ఈనాడు నల్గొండ

సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు

దేరా భూముల్లో నిబంధనల ఉల్లంఘన



ఆశ్రమ నిర్వాహకుడు, స్థానికులతో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటాచారి

చిట్యాల మండలం వెలిమినేడులో డేరా సచ్చా సౌదా ఆశ్రమం ఏర్పాటు కోసం జరిగిన భూముల కొనుగోళ్లలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని నల్గొండ ఆర్డీవో ఇ.వెంకటాచారి చెప్పారు. ఆదివారం ఆయన ఆశ్రమ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి బాధ్యుడిని భూముల గురించి ప్రశ్నించారు.

వివరాలు ప్రధాన సంచికలో..

యువకుల అనుమానాస్పద మృతి



బూర్గు నాగరాజు, బచ్చు చరణ్ (దాచిన చిత్రాలు)

నల్గొండ జిల్లా త్రిపురారం మండలం బాబుసాయిపేటకు చెందిన ఇద్దరు యువకులు మిర్యాలగూడ పట్టణంలో రైలు పట్టాలపై శవమై తేలారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. -2లో

పల్లె గుండెల్లో పేలుళ్ల మోత

ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: దొరికినా దొరలే అన్న చందంగా తయారైంది జిల్లాలోని భూగర్భ గనులు, ఖనిజాల తవ్వకాల తీరు. కొందరు అక్రమార్కులు ఇష్టారీతిన గుట్టలను మాయ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో రూ.లక్షల విలువ చేసే ముడి ఖనిజం మాయమైపోతోంది. పచ్చని పంట పొలాలు దుమ్ముధూళిలో కొట్టుకుపోతున్నాయి. పొలాలు, ఆహ్లాదకరమైన వాతావరణం నడుమ ఆనందంగా ఉండాల్సిన పల్లె ప్రజలు నిత్యం పేలుళ్ల మోత నడుమ భయంభయంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఇదంతా నార్కట్‌పల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో జరుగుతోంది. ఏళ్లతరబడి ఎటువంటి అనుమతులు లేకుండా కనీసం ఆ క్వారీకి బోర్డు కూడా ఏర్పాటు చేయకుండా తవ్వకాలు సాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. నెలవారీ ముడుపులు (మిగతా 7లో)




చిలకలగట్టు వద్ద కొనసాగుతున్న కంకర మిల్లు

కరిగిపోయిన కాలం

సాగర్‌పై సన్నగిల్లిన ఆశలు

ఆయకట్టులో మెట్ట పంటలే దిక్కు!



సాగర్ ఆయకట్టులో బీడుగా ఉన్న భూమి

సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్లు, బావులు లేని వరి సాగు రైతుల ఆశలు సన్నగిల్లాయి. మరో నాలుగు రోజుల్లో ఖరీఫ్ కాలం ముగియనున్నందున వరి సాగును వదిలేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఆరుతడి పంటలు సాగు చేయడమే మార్గమమని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు అక్టోబరు మొదటి వారం వరకు అవకాశం ఉన్నందున స్వల్పకాలిక వంగడాలను ఎంచుకుని మంచి దిగుబడి పొందవచ్చని చెబుతున్నారు.

గరిడేపల్లి – న్యూస్‌టుడే

ఖరీఫ్ కాలం కరిగిపోతోంది. సాగునీరు వచ్చే జాడ కనిపించడం లేదు. సాగు నీరు లేని భూములకు ప్రత్యామ్నాయం లభించడం కష్టమైంది. వ్యవసాయ శాఖ సైతం రైతుల అనుభవాలకే ప్రాధాన్యమిస్తూ పంటల సాగుకు సహకరిస్తోంది. ఆయకట్టులో ఉన్న నీటి వనరులతో వరి సాగు చేపడుతున్నారే తప్ప ఇతర మెట్ట పంటలు సాగు చేసుకోవడం లేదు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు సెప్టెంబర్, అక్టోబర్‌లో స్వల్పకాలిక వంగడాలు మెట్ట పంటలు వేసుకుని ఆదాయం పొందవచ్చని సూచిస్తున్నారు. సాధారణంగా ఖరీఫ్ సీజన్ జూన్ నుంచి ఆరంభమవుతుంది. నార్లు పోసుకోవడం పచ్చిరొట్ట పంటల సాగుతో పాటు దుక్కులు సిద్ధం చేసుకుంటారు. ఆగస్టు నాటికి పూర్తిగా విత్తనాలు, నాట్లు వేసుకునే ప్రక్రియ పూర్తయితే ఖరీఫ్ సీజన్ ముగిసినట్లే. ఖరీఫ్ సాగుకు మరో (మిగతా 7లో)

వరిసాగుకే మొగ్గు: జ్యోతిర్మయి, డీఏవో, సూర్యాపేట

ఆయకట్టులో రైతులు ఎక్కువగా వరిసాగుకే మొగ్గుచూపుతున్నారు. రబీసీజన్‌కు నీరిస్తారనే ధీమాతో మెట్టపంటల సాగుకు వెళ్లడంలేదు. దాంతో విత్తనాలు తెచ్చినా ప్రయోజనం ఉండటం లేదు. అందుకే ఈసారి ప్రత్యేకంగా ప్రణాళిక తయారు చేయలేదు. రబీ సీజన్ ఆరంభం నాటికి జలాశయాలకు నీరువస్తే గత ఏడాది మాదిరిగా వారబందీ ప్రకారం నీరు విడుదల చేసే అవకాశం ఉంటుందని రైతుల అంచనా. దాంతో రైతులు మెట్టపంటల సాగుకు ఆసక్తి చూపడంలేదు.

ఆలస్యమైతే అనర్థమే..

రైతులు ఖరీఫ్‌లో సెప్టెంబర్ వరకు నాట్లు వేసుకుంటూ పోతే అక్టోబర్ చివరి, నవంబర్ మొదటి వారంలో పొట్ట, ఈనే దశలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. అపుడు సాగునీటి ఇబ్బందులు తప్పవు. వాతావరణంలో సైతం మార్పులు ఉంటాయి. వానాకాలం నుంచి శీతాకాలం ప్రారంభమవుతుండటంతో చలి పెరుగుతుందని తద్వారా తెగుళ్లు, పురుగుల ఉద్ధృతి ఉంటుందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్‌లో సాగునీరు లేకపోవడంతో చాలా వరకు పొలాలు ఎండిపోయిన అనుభవాలున్నాయి. ఏదో రకంగా రాజకీయ వత్తిడితో రెండు తడులు ఇవ్వడంతో బయటపడ్డారు. ఒకవేళ ఎగువన వర్షాలులేక శ్రీశైలం, సాగర్‌ల పరిస్థితి ఇలాగే ఉంటే ఈసారి నీరు వదలడానికి అవకాశమే లేదు. అపుడు పంటలు పూర్తిగా దెబ్బతిని నష్టం వాటిల్లనుంది.

పురపాలికల్లో సమ్మె సైరన్



ఈనెల 8న నల్గొండ పురపాలిక కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

రేపటి నుంచి రెండు రోజులు సేవలు బంద్

విధులకు దూరం కానున్న 1,244 మంది కార్మికులు

నల్గొండ పురపాలిక – న్యూస్‌టుడే

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో పారిశుద్ధ్య ఒప్పంద (కాంట్రాక్టు) కార్మికులు సమ్మె సైరన్ మోగించారు. జీతాలు పెంపు, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28 నుంచి రెండు రోజుల పాటు సమ్మె చేయడానికి సన్నద్ధమయ్యారు. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీల కమిషనర్లకు కార్మిక సంఘాల నాయకులు సమ్మె (మిగతా 7లో)

మున్సిపాలిటీల వారీగా కార్మికుల సంఖ్య, నిత్యం పోగవుతున్న చెత్త

పురపాలక సంఘం	ఒప్పంద కార్మికుల సంఖ్య	ఒక రోజులో పోగయ్యే చెత్త (టన్నుల్లో)
నల్గొండ	480	63
సూర్యాపేట	214	60
మిర్యాలగూడ	267	53
భువనగిరి	126	32
కోదాడ	102	30
దేవరకొండ	25	10
హుజూర్‌నగర్	30	20

లోపలి పేజీల్లో..

అనుమానాస్పద స్థితిలో ఇద్దరు యువకులు మృతి



మిర్యాలగూడ రైలు పట్టాల దగ్గర గుమిగూడిన జనం





రైలు పట్టాలపై మృతదేహాలు

మిర్యాలగూడ నేర విభాగం, న్యూస్‌టుడే: ఇద్దరు యువకులు అనుమానాస్పద స్థితిలో రైలు పట్టాలపై శవమై తేలిన ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వేస్టేషన్ సమీపంలోని పట్టాలపై ఒకే చోట ఉన్న యువకుల మృతదేహాలను రైల్వేసిబ్బంది ఆదివారం తెల్లవారుజామున గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతులు నల్గొండ జిల్లా త్రిపురారం మండలం బాబుసాయిపేటకు చెందిన బచ్చు చరణ్(18), బూర్గు నాగరాజు (21)గా గుర్తించారు. చరణ్ మిర్యాలగూడలో ద్విచక్ర వాహన మెకానిక్‌గా పనిచేస్తున్నారు. నాగరాజు సెల్‌ఫోన్ మెకానిక్‌గా త్రిపురారంలో దుకాణం నిర్వహిస్తున్నారు. వీరిద్దరి మృతికి గల కారణాలు తెలియరాలేదు. మృతుల జేబుల్లోని సెల్‌ఫోన్‌ల ఆధారంగా వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాలను మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రి శవాగారానికి తరలించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శోకసంద్రంలో బాబుసాయిపేట

బాబుసాయిపేట(త్రిపురారం): బాబుసాయిపేట గ్రామానికి చెందిన బూర్గు అంజయ్య, అరుణల మొదటి కుమారుడు నాగరాజు, బచ్చు భద్రయ్య, రేణుకల రెండో కుమారుడు చరణ్‌ల మృతి స్థానికంగా విషాదం నింపింది. వీరి మృతి సమాచారం తెలియడంతో కుటుంబీకులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తెల్లవారు జామునే ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. శవపరీక్షల అనంతరం వారికి గ్రామంలో దహన సంస్కారాలు నిర్వహించారు. మృతుల కుటుంబాలను మండల వైస్ ఎంపీపీ గోపగాని మాధవి పరామర్శించారు.

అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు

ఒకరి మృతి, నలుగురికి తీవ్రగాయాలు



మృతి చెందిన గట్టయ్య



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

ఫణిగిరి(నాగారం), న్యూస్‌టుడే: అతి వేగంతో వస్తున్న కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు తీవ్రగాయాలు కాగా, ఒకరు మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి సమీపంలో జనగాం-సూర్యాపేట రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు, బంధువుల వివరాల ప్రకారం... జనగాం నుంచి శభకార్యాయానికి నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామానికి టీఎస్ 08యూఏ 9952 నెంబరు గల కారులో బయలు దేరారు. మరో ఐదు నిమిషాలలో తమ గమ్యస్థానానికి చేరుకునే లోపే కారు అదుపు తప్పి రోడ్డు వెంట చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి మర్రి చెట్టును ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న జనగాం పట్టణానికి చెందిన చింతల గట్టయ్య(45) అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మరో నలుగురు వ్యక్తులు చింతల ఆశోక్, చింతల శ్రీహరి, శాకపురం గణేష్, శాకపురం సమ్మయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం 108లో తిరుమలగిరిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

పలువురికి తీవ్ర గాయాలు ముగ్గురి పరిస్థితి విషమం





ఇస్లావత్ బిచ్చి మృతదేహం

ఘటన స్థలం వద్ద క్షతగాత్రులు



క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా పలువురికి తీవ్రగాయాలైన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని గుంటిపల్లి స్టేజీ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందంపేట మండలం ముడిదండ్ల గ్రామం శివారులోని పోల్యానాయక్ తండా చెందిన 16 మంది కూలీలు ఆదివారం ఉదయం పెద్దఅడిశర్లపల్లి మండలం చిలకమర్రి గేట్ సమీపంలో వరి పంటలో కలుపు తీయడానికి వెళ్లారు. కూలీ పనులు ముగించుకొని తిరిగి ఆటోలో స్వగ్రామానికి వస్తున్న సమయంలో డిండి మండలం నుంచి దేవరకొండ వైపు వస్తున్న కారు గుంటిపల్లి స్టేజీ సమీపంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో పోల్యానాయక్‌తండాకు చెందిన ఇస్లావత్ బిచ్చి(65) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ రామావత్ అచ్యా, ఇస్లావత్ ఇక్కా, ఇస్లావత్ బాణాల పరిస్థితి విషమంగా ఉండటంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సిఫార్సు మేరకు హైదరాబాద్‌కు తరలించారు. గాయాలపాలైన ఇస్లావత్ బిజ్జి, లోబి, పొట్టి, హస్లీ, హలీ, చిట్టి, జ్యోతి, అమల దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రోడ్డు ప్రమాదానికి కారకులైన కారు డ్రైవర్ పరారీలో ఉన్నారని ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యే

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం రాత్రి గుంటిపల్లి స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన కూలీలను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలకు కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ రవి కుమార్, ఆలంపల్లి సర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, మల్లరెడ్డి తదితరులు ఉన్నారు.

'గొర్రెలను అమ్ముకుంటే కఠిన చర్యలు'

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా అందజేసిన గొర్రెలను అమ్ముకుంటే లబ్ధిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పశువైద్యాధికారి సీహెచ్. రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 116 గ్రామాల్లో 3,200 వరకు గొర్రెల్ని పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను కొంతమంది లబ్ధిదారులు ఇతరులకు విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. మండల స్థాయిలో స్పెషల్ ఆఫీసర్, తహసీల్దారు, ఎంపీడీఓ, వ్యవసాయాధికారి, ఏపీఓలతో కూడిన నిఘా కమిటీలను కలెక్టర్ ఏర్పాటు చేశారని వివరించారు. గొర్రెలను విక్రయిస్తే ప్రభుత్వం తరపున ఇతర సబ్సిడీలు అందకుండా బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు.

మర్రిగూడ వైద్యాధికారి సస్పెండ్

మర్రిగూడ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అలసత్వం వహించినందుకు మర్రిగూడ ఆసుపత్రి వైద్యాధికారి రఘునాథ్‌ను జిల్లా పాలనాధికారి గౌరవ్ ఉప్పల్ సస్పెండ్ చేశారు. ఈ మేరకు రఘునాథ్‌కు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. విధులకు హాజరుకాకపోవడం, విధులకు రాకపోయినా సంతకాలు చేసుకోవడం, ఆసుపత్రిలో శుభ్రత పాటించకపోవడం, ప్రైవేటుగా చికిత్స చేయడం, సిబ్బందిపై పర్యవేక్షణ లేకపోవడం వంటి పలు కారణాలతో రఘునాథ్‌ను సస్పెండ్ చేశారు. ఆయనపై పలు ఫిర్యాదులు అందడంతో ప్రత్యేకాధికారి కోటేశ్వర్‌రావుతో విచారణ జరిపించారు. ఆయన ఇచ్చిన నివేదిక మేరకు కలెక్టర్ వైద్యాధికారిని సస్పెండ్ చేశారు. ఈ విషయమై వైద్యాధికారి రఘునాథ్‌ను అడగగా వాస్తవమేనని, తమకు లేఖ అందిందని తెలిపారు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

వెంకటాపురం(వలిగొండ), న్యూస్‌టుడే: వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన ఇంజమూరి విద్య(19) అనే డిగ్రీ విద్యార్థిని ఆదివారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి శ్రీనివాస్ బయటకు వెళ్లగా, తల్లి నర్సమ్మ ఇంటి బయటి పనులు చేస్తున్న సమయంలో ఆమె ఉరివేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్సై డి.వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్, నర్సమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు కాగా ఉన్న ఒక్కగానొక్క కూతురు ఇలా ఆత్మహత్యకు పాల్పడి తనువు చాలించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ రైసుమిల్లులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. విద్య ప్రస్తుతం వలిగొండలోని ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమె మృతికి కారణాలు తెలియరాలేదు.



విద్య (దాచిన చిత్రం)

చికిత్స పొందుతూ మృతి

వెలువర్తి(వలిగొండ), న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన ఎడవెళ్లి నరేష్(25) అనే యువకుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఈ నెల 25న వ్యవసాయబావి వద్ద క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆదివారం పోస్టుమార్టం నిర్వహించారు. స్థానిక ఎస్సై డి.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

అత్తింటివారి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: పెళ్లయి ఎనిమిదేళ్లయింది. పిల్లలు కలగలేదు. పైగా అత్తింటివారి ఆరళ్లకు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుషాయిగూడ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై అశోక్‌కుమార్ కథనం ప్రకారం.. కాప్రాలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న గడ్డం క్రిష్ణకు యాదాద్రి జిల్లా బొమ్మలరామారాం మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన అనురాధ (25)తో 2010 జూన్ 6న పెద్దలు వివాహం చేశారు. దంపతులకు ఎనిమిదేళ్లుగా పిల్లలు కలగలేదు. దీంతో భర్త, అత్తింటివారు ఆమెను సూటిపోటి మాటలతో హింసిస్తున్నారు. మనస్తాపం చెందిన అనురాధ మధ్యాహ్నం తన గదిలో ఫ్యానుకు చీరతో మెడకు ఉరి బిగించుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో మృతురాలి తల్లి సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించామని, అత్తింటివారిపై వేధింపులు, హింస కేసులను నమోదు చేసినట్లు తెలిపారు.

అవమానభారంతో వివాహిత బలవన్మరణం

తిరుమలగిరి, న్యూస్‌టుడే: చేసిన తప్పుకు మరణమే సరైన నిర్ణయమని భావించి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ఉదయం తిరుమలగిరిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మేకల శ్రావ్య రెడ్డి(21) మాలిపురం గ్రామానికి చెందిన మేకల సంతోష్‌రెడ్డితో రెండేళ్ల క్రితం వివాహమైంది. ఈ నెల 5న అత్తారింట్లో దొంగతనానికి పాల్పపడింది. ఈ విషయమై తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో జైలుకు వెళ్లింది. ఈ నెల 24న బెయిలుపై విడుదలై అప్పటి నుంచి తిరుమలగిరిలోని తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. తనకు, తన కుటుంబసభ్యులకు జరిగిన అవమాన భారాన్ని తలుచుకుంటూ జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు తండ్రి దండ లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.మహేష్ తెలిపారు.



శ్రావ్యరెడ్డి మృతదేహం

రాచబాట.. లోపాల మూట

జాతీయ రహదారిపై కానరాని ప్రమాద నివారణ చర్యలు   బ్లాక్‌స్పాట్లతో ప్రయాణికులు బెంబేలు

పరిశీలన

వేగం కన్నా ప్రాణం మిన్న.. ఇది రహదారి భద్రతలో ప్రధాన సూత్రం. కానీ, పట్టించుకునే వారే కరవు. ఉరుకులు పరుగుల జీవనంలో త్వరగా గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఆత్రుత. అత్యధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వస్తున్న వాహనాలతో వేగం అనూహ్యంగా పెరుగుతోంది.. ఇంకేముంది.. విస్తరణ లోపాల పుట్టగా మారిన 65వ నెంబరు జాతీయ రహదారిపై వంద నుంచి 140 కిలోమీటర్ల వేగంతో దూసుకెళుతున్న వాహనాలు రెప్పపాటులో ప్రమాదాలకు గురవుతున్నాయి. ఏటా వందల మంది బలవుతున్నారు. ఈ రాచబాటపై 25 ప్రమాదభరిత ప్రాంతాలున్నట్లు గుర్తించినా.. నివారణ చర్యలు తీసుకోకపోవడంతో అమాయకులు మృత్యుబాట పడుతున్నారు.

– నకిరేకల్, న్యూస్‌టుడే



నకిరేకల్ శివారులోని జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్

హైదరాబాద్- విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారిని రూ.1740 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరించి ఐదేళ్లయినా.. నేటికీ ప్రమాదాలు తగ్గడంలేదు. ఈ రాచబాట విస్తరణలో లోపాల వల్ల తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 270 కిలోమీటర్ల పరిధిలో ఒకే చోట ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న 25 'బ్లాక్ స్పాట్'లను గుర్తించి మూడేళ్లవుతోంది. వీటితో పాటు ఇంకా ప్రమాదభరిత ప్రాంతాలు ఉన్నాయి. కానీ, వాటి వాటివద్ద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా ఏటా వందల సంఖ్యలో వాహనదారులు, ప్రయాణికులు మరణిస్తూనే ఉన్నారు.

ఉమ్మడి జిల్లా పరిధిలో ఆరు బ్లాక్‌స్పాట్లు

యాదాద్రి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో హైదరాబాద్-విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారి 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రోజూ 55వేల వాహనాలు ఈ రహదారిపై ప్రయాణిస్తుంటాయి. ఒకే చోట ఎక్కువ ప్రమాదాలు జరిగే ఆరు బ్లాక్‌స్పాట్‌లను ఉమ్మడి జిల్లా పరిధిలో మూడేళ్ల క్రితమే పోలీసుశాఖ రహదారి భద్రతా సంస్థ గుర్తించింది. ఇవి.. చిట్యాల మండల గుండ్రాంపల్లి మలుపు వద్ద, నార్కట్‌పల్లి కామినేని వై జంక్షన్, నకిరేకల్ శివారులోని పద్మానగర్ కూడలి సమీపంలో, కేతేపల్లి మండలం ఇనుపాముల బైపాస్ కూడలి, మునగాల మండలం ఆకుపాముల వద్ద, కోదాడ మండలం దుర్గాపురం కూడలి. ఈ బ్లాక్‌స్పాట్‌లలో జరిగే ప్రమాదాల్లో ఏటా యాభైమందికిపైగా మృత్యువాత పడుతున్నట్లు గతంలో గుర్తించారు. విస్తరణ నిర్మాణ లోపాలతోపాటు నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసు రహదారి భద్రతా విభాగం విశ్లేషించింది.

లోపాలు సరిచేయక..

నకిరేకల్ శివారులోని పద్మానగర్ బైపాస్ కూడలి సమీపంలో ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు చేపట్టలేదు. రహదారి నిర్మాణంలో నెలకొన్న లోపాలనూ సరిచేయలేదు. ఇక్కడ హోటళ్లు ఉండటంతో లారీలు, ఇతర వాహనాలు రహదారిపై గంటల తరబడి నిలిచి ఉంటున్నాయి. వెనుక నుంచి వేగంగా వస్తున్న వాహనాలు ఇక్కడ ఆగిఉన్న వాహనాలను ఢీకొడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

గతంలో ఇక్కడ ఆగిఉన్న లారీని ఆర్టీసీ బస్సు వెనుకనుంచి ఢీకొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు మృత్యువాత పడ్డారు.

ఇక్కడే 2014లో జరిగిన ప్రమాదంలో సూర్యాపేట ప్రాంతానికి చెందిన నలుగురు వ్యవసాయ యాంత్రీకరణ డీలర్లు మృత్యువాత పడ్డారు.

వంతెనల నిర్మాణమే సమస్యకు పరిష్కారం

కట్టంగూరు, న్యూస్‌టుడే: కట్టంగూరు మండలం గుండా 18 కిలోమీటర్ల మేర విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి వెళుతోంది. కట్టంగూరు శివారులో నల్గొండ క్రాస్‌రోడ్డు, యర్సానిగూడెం స్టేజీ, అయిటిపాముల శివారులో చెర్వుఅన్నారం స్టేజీలను ప్రమాదకర ప్రాంతాలుగా పోలీసు శాఖ గుర్తించింది. యర్సానిగూడెం స్టేజీ వద్ద తరచూ దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఏప్రిల్ 9న మంత్రి జగదీష్‌రెడ్డి కాన్వాయ్‌కు ఇక్కడే ప్రమాదం జరిగి, నలుగురికి గాయాలయ్యాయి. అండర్‌పాస్ వంతెనలు నిర్మిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.


దెబ్బతిన్న మంత్రి కాన్వాయ్ వాహనం (దాచిన చిత్రం)

ఏడాదికి 25 మంది మృతి

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై నార్కట్‌పల్లి వద్ద ఉన్న కామినేని వై జంక్షన్ ప్రమాదకరంగా ఉంది. ఇక్కడఏడాదికి సరాసరి 25మంది వరకు మృతి చెందుతున్నారు. విస్తరణలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా డివైడర్‌ను ఏర్పాటు చేయడంతో దుర్ఘటనలు జరుగుతున్నాయి. రోడ్డును విస్తరించిన తర్వాత నేటికీ 250 ప్రమాదాలు చోటుచేసుకోగా 105 మంది మృతిచెందారు. ఎంతో మంది క్షతగాత్రులయ్యారు. ముఖ్యంగా తెదేపా నాయకులు లాల్‌జాన్ పాషా ఇక్కడ జరిగిన ప్రమాదంలోనే మరణించారు. పై వంతెన ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు.


నార్కట్‌పల్లిలో ప్రమాదకరంగా ఉన్న కామినేని వై జంక్షన్

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, చిట్యాల పట్టణంలో ప్రమాదకరంగా వై జంక్షన్‌లు ఉన్నాయి.

ప్రతిపాదనలకే పరిమితం

కేతేపల్లి, న్యూస్‌టుడే: కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామశివారులో అత్యంత ప్రమాదకరమైన బ్లాక్‌స్పాట్ బైపాస్ కూడలి వద్ద అండర్‌పాస్ నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. ఇక్కడ నేటికీ పూర్తికాని రహదారి పనులు, పరిమితికి మించిన వేగంతో వాహనాలు ప్రయాణించడం తదితర కారణాలతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ఏటా ఇక్కడ సగటున 70 నుంచి 100 ప్రమాదాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇనుపాముల కూడలి వద్ద పెడస్టల్ అండర్ పాస్ (పీయూపీ) నిర్మాణానికి రూ.4.60 కోట్లను మంజూరు చేస్తున్నట్లు 2016 సంవత్సరం ఫిబ్రవరిలో ప్రకటించింది. ఈ మేరకు అధికారులు నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. నిర్మాణ పనులు మాత్రం ప్రారంభం కాలేదు.


జాతీయ రహదారిపై ప్రమాదకరంగా ఉన్న ఇనుపాముల కూడలి

మృత్యు కూడళ్లు

చౌటుప్పల్‌గ్రామీణం: చౌటుప్పల్ మండలంలోని దండుమైలారం క్రాస్‌రోడ్డు, ఎల్లగిరిక్రాస్‌రోడ్డు, తంగడపల్లి క్రాస్‌రోడ్డు, పంతంగి క్రాస్‌రోడ్డు ప్రాంతాలు మృత్యుకూడళ్లుగా పేరొందాయి. తాజాగా పది రోజుల క్రితం తంగడపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఒకరు మృతి చెందారు. పోలీసులూ ఈ మలుపులను ప్రమాదభరిత ప్రాంతాలుగా గుర్తించారు. అప్పుడప్పుడు టెక్స్‌టైల్‌పార్క్ ఎదుట ఉన్న దండుమల్కాపురం క్రాస్‌రోడ్డు, ధర్మోజిగూడెం క్రాస్‌రోడ్డు, అంకిరెడ్డిగూడెం క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

ఈ గణాంకాలే సాక్ష్యం..

ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్ వరకు 322 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 203 మంది మృతిచెందగా.. 688 మంది క్షతగాత్రులయ్యారు. వీటిలో అధిక శాతం హైవేపై జరిగినవే కావడం గమనార్హం. 65వ జాతీయ రహదారిపై ఈ ఏడాది మార్చి నాటికి 275 ప్రమాదాలు జరిగాయి. 106 మంది మృతువాత పడ్డారు. 352 మంది క్షతగాత్రులయ్యారు. గతేడాది ఉమ్మడి జిల్లాలో 1523 దుర్ఘటనల్లో. 897 మంది మరణించారు. 1902 మంది క్షతగాత్రులయ్యారు.

అంబేడ్కర్ దూరవిద్యలో సీబీసీఎస్ విధానం

హాలియా, న్యూస్‌టుడే: దేశంలోనే తొలిసారిగా అంబేడ్కర్ దూరవిద్య విశ్వవిద్యాలయంలో ఈ అకాడమిక్ సంవత్సరం నుంచి "చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్"ను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ బి.ధర్మానాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక రామకృష్ణ కళాశాల అధ్యయన కేంద్రంలో అకాడమిక్ కౌన్సెలర్లకు జరిగిన అవగాహన సదుస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఏ విధంగా బోధన చేయాలి, తదితర అంశాలపైన అవగాహన చేశారు. సీబీసీఎస్(సెమిస్టర్) విధానంతో విద్యార్థులకు రెగ్యులర్ డిగ్రీతో పాటు సమానమైన విద్య, తక్కువ ఫీజుతో పాటు ఉచిత పుస్తకాలను అందించడంతో చక్కని భవిష్యత్తు లభిస్తుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న మొత్తం 13 అధ్యయన కేంద్రాల్లో 4,850 మంది వరకు విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు తెలిపారు. నమోదు చేసుకొని ఫీజు చెల్లించని 3వేల మంది సెప్టెంబర్ 7వ వరకు గడువు పెంచినందున ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించవచ్చునని కోరారు. యూజీ, పీజీలో 2014 నుంచి అర్హత పరీక్షకు ఉతీర్ణులైన వారు ప్రవేశం పొందడానికి అర్హులని తెలిపారు. పెంచిన గడువును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఏమైనా సందేహాలుంటే మీ అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తాటి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సెలర్లు జాక్టిలు పాల్వాయి వెంకన్న, కర్ణా సైదిరెడ్డి, అనుముల కొండల్, గిరి, సత్యనారాయణ, నాగయ్యలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ ధర్మానాయక్

నేడు సాగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: ఆల్మట్టి నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో సాగర్ వద్ద భారీ ఆందోళన నిర్వహించనున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి డ్యాం వద్ద చట్టవిరుద్ధంగా నీటిని నిల్వ చేస్తుండడంతో దిగువ ప్రాజెక్టులైన శ్రీశైలం, సాగర్ జలాశయాలలో నీరు రాక ఆయకట్టు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే తెలుగు రాష్ట్రాల సీఎంలు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎగువ ప్రాంతాల నుంచి నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి సుమారు 5వందల మంది రైతులతో సోమవారం సాగర్ పిల్లర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

రైఫిల్ షూటింగ్‌లో సత్తా చాటిన చింతలగూడెం వాసి

తంగడపల్లి(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింతలగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి అభిలాష్‌రెడ్డి రైఫిల్ షూటింగ్‌లో రజత పతకంను సాధించారు. ఆగస్టు 21 నుంచి 26 వరకు తమిళనాడులోని చెన్నైలో 50 మీటర్ల రైఫిల్ షూటింగ్‌ను నేషనల్ రైఫిల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించింది. ఈ పోటీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు పోటీ పడ్డాయి. ఇందులో పాల్గొన్న అభిలాష్‌రెడ్డి చక్కటి ప్రతిభను కనబర్చి రజత పతకంను గెలుపొందారు. అభిలాష్‌రెడ్డికి నేషనల్ రైఫిల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సీతరామరావు, తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి రజత పతకంను ప్రధానం చేశారు. గతంలో హైదరాబాద్‌లో జరిగిన 10 మీటర్ల రైఫిల్ షూటింగ్‌లోను అభిలాషరెడ్డి రజత పతకంను సాధించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తూనే రైఫిల్ షూటింగ్‌లో సత్తా చాటుతున్న అభిలాష్‌రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.


రజత పతకంతో అభిలాష్‌రెడ్డి

మునుగోడు

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లోని గణేశ్ నగర్ రోడ్డు నెంబరు-4 కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా మన్నె ప్రభాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా బి.పెద్దిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా సిహెచ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కె.చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా పాండు, కోశాధికారిగా భుజంగరెడ్డి, గౌరవ సలహాదారుడిగా కె.హర్షవర్ధన్ రెడ్డి, కమిటీ సభ్యులుగా ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మయ్య ఎన్నికయ్యారు. గణేశ్ నగర్-4 కాలనీలో భూగర్భ మురుగు కాలువను నిర్మాణం చేయించినందుకు స్థానిక సర్పంచి బొంగు లావణ్య, వార్డు సభ్యుడు జటంగి కృష్ణలకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

హామీలను విస్మరించిన తెరాస

చండూరు, న్యూస్‌టుడే: దళితులకు ఇచ్చిన హామీలను తెరాస ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం చండూరులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 12న ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. సమావేశానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింతపల్లి బాకృష్ణ, ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్, కన్వీనర్ శివాజీ, జీవన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సరంపేట (మర్రిగూడ), న్యూస్‌టుడే: మర్రిగూడ గ్రామభారతి సేవా సంస్థ, హైదరాబాద్ అంకూర్ ఆసుపత్రి



సరంపేటలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం

ఆధ్వర్యంలో భాజపా సహకారంతో ఆదివారం మండలంలోని సరంపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అంకూర్ ఆసుపత్రి వివిధ విభాగాలకు చెందిన వైద్యులు శిబిరానికి వచ్చినవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. స్థానిక సర్పంచి కె.రాజునాయక్ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు అనిల్‌కుమార్, వేణుగోపాల్, సురేష్‌కుమార్, నర్సింహ్మా, బాలస్వామి, రవి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం గట్టుప్పలలో జరిగిన సీపీఎం గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల్లోకి వెళ్లి ప్రజా ఉద్యమాలపైన ప్రజలను చైతన్య పరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గట్టుప్పలను మండలంగా చేయాలని, గ్రామ శివారులో ఫార్మా కంపెనీని వ్యతిరేకించాలని, రెండు పడకగదలు సాధన వంటి పలు డిమాండ్లపైన సమావేశంలో తీర్మాణం చేశారు. అనంతరం గ్రామ శాఖ కమిటీని ఎంపిక చేశారు. కార్యదర్శులుగా కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, సహాయ కార్యదర్శులు గా నగేష్, చెన్నయ్యలను ఎంపిక చేశారు. పోరెడ్డి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బొట్ట శివ కుమార్, కర్నాటి మల్లేషం, నగేష్, రాము పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కెట్ ధరల ప్రకారం.. టమాట 50, వంకాయ 40, దొండ 30, ఆలుగడ్డ 20, దోస 25, బెండ 40, గోకర 30, బీర 30, కాకర 30, సొర 15, క్యారెట్ 80, క్యాబేజీ 30, పచ్చిమిర్చి 40, చామ గడ్డ 40, కీర 30, చిక్కుడు 40, పొట్లకాయ 30, మునగ 60, బిన్నీస్ 60, కంద 50, క్యాప్సికమ్ 50, బీట్‌రూట్ 30.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి: లై

శ్రీనివాస: అర్జున్‌రెడ్డి

నేడు ధర్మభిక్షం విగ్రహావిష్కరణ

బంగారిగడ్డ(చండూరు), న్యూస్‌టుడే: బంగారిగడ్డ గ్రామంలో సోమవారం మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహావిష్కరణతోపాటు బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లుగా నవయుగ చైతన్య యువజన సంఘం గౌరవ సలహాదారుడు పల్లె వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వెంట చంద్రశేఖర్‌గౌడ్, పల్లె శేఖర్, నవీన్‌గౌడ్, పల్లె యాదగిరిగౌడ్ తదితరులున్నారు.

ఆక్రమణలో పర్రె కాలువలు

చెరువులకు చేరని వరద నీరు



కాల్వ కట్లను దున్ని సాగు చేసిన రైతులు



చెట్లతో మూసుకుపోయిన అజిలాపురం-ఎరుగండ్లపల్లి కాలువ

వర్షం నీరు వృథాగా పోకుండా చెరువులను నింపడానికి ఇరవై ఏళ్లక్రితం వేసిన పర్రె కాలువలు ఆక్రమణలకు గురవుతున్నాయి. దీంతో కాలువలు వాటి ఉనికిని కోల్పోతున్నాయి. మర్రిగూడ మండల పరిధిలోని అనేక కాలువలు మరమ్మతులకు నోచుకోక కనుమరుగవుతున్నాయి.

– మర్రిగూడ, న్యూస్‌టుడే:

చెరువులకు అందని నీరు..

రంగారెడ్డి జిల్లా సరిహద్దులో ఉన్న చింతపట్ల, మేడిపల్లి వాగుల నుంచి వస్తున్న వరద నీరు వృథాగా పోకుండా ఆ నీటిని జిల్లాలోని చెరువులను నింపటానికి ఈ కాలువలను తీశారు. నల్లగొండ జిల్లా సరిహద్దులోని అజిలాపురం గ్రామంలోకి ఈ వరదనీరు ప్రవేశిస్తోంది. అక్కడి నుంచి ఎరుగండ్లపల్లి చిన్న చెరువులోకి వరద నీరు చేరుతోంది. ప్రస్తుతం వరద రాకపోవడంతో చిన్నచెరువులోకి నీరు రావడంలేదు. గతంలో వరదనీరు వృథాగా పోకుండా గౌరెల్లి తండా మీదుగా ఈ వరదనీరును మళ్లించారు.

ఆక్రమణలకు గురవుతున్న కాలువ కట్టలు

కాలువల నిర్మాణంలో భాగంగా కాలువకు ఇరువైపులా ఎత్తుగా కట్టలు వేశారు. వీటిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కట్టలు ఆక్రమణలకు గురవుతున్నాయి. కాలువ కట్టల కోసం కేటాయించిన స్థలం కబ్జాలకు గురవుతోంది. కాలువకు ఇరువైపులా ఉన్న రైతులు వేసిన కట్టలను దున్ని వ్యవసాయం సాగుచేస్తున్నారు. దీంతో కట్టలు కనుమరుగవుతున్నాయి. దీనికితోడు కాలువలనిండా కంప చెట్లు, ఇతర చెట్లు మొలిసి నీటి ప్రవాహం జరగకుండా అడ్డుకుంటున్నాయి. సంబంధిత ఐబీ అధికారులు మాత్రం ఈ విషయాలను పట్టించుకోవడం లేదు. కాలువకు ఇరువైపులా ఉన్న హద్దులను కూడా తొలగించి రైతులు పత్తి, ఇతర పంటలను సాగుచేస్తున్నారు.

నిఘా

కాలువతో ఉపయోగం..

ఈ కాలువతో వచ్చే వరద నీటితో రంగారెడ్డి జిల్లాలోని చింతపల్లి, మేడిపల్లి చెరువులను నింపుతూ అదే నీటిని సరిహద్దులోని మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లిలోని చిన్న చెరువులోకి నీటి ప్రవాహం వస్తోంది. కొన్నేళ్లుగా కాలువలు పూడుకుపోవడంతో నీటి ఉధృతి రావడం లేదు. దీంతో భారీ వర్షాలు కురిసినా చిన్న చెరువు నిండని పరిస్థితి ఏర్పడింది.

పర్యాటక కేంద్రమైన బుగ్గకు నిలిచిన వరద నీరు.. రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల సరిహద్దులో ఉన్న బుగ్గ పర్యాటక కేంద్రం ప్రత్యేకతను సంతరించుకుంది. వర్షాలు కురిస్తే, వరదలు వస్తే ఇక్కడ ఎత్తైన గుట్టలపై నుంచి పడే వరద ప్రవాహం పర్యాటకులను అలరిస్తోంది. అనేక మంది పర్యాటకులు ఈ ప్రాంతంలోని జలపాతాలను చూడటానికి వస్తుంటారు. వరదనీటి ఉధృతి లేకపోవడంతో బుగ్గలో ప్రస్తుతం నీటి సవ్వడులు తగ్గిపోయాయి. ఇక్కడి నుంచి ప్రవాహంగా వరదనీరు చర్లగూడెం చెరువులోకి చేరుతోంది. ప్రస్తుతం ఈ చెరువును జలాశయంగా మార్చేందుకు నిర్మాణ పనులు చేస్తున్నారు. కాలువలలో పూడికతీసి ఆక్రమణలు కాకుండా చూడాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆక్రమణలను అడ్డుకోవాలి:

మున్నానాయక్, అజిలాపురంతండా



జిల్లా పరిధిలోని రైతులకు ఉపయోగకరంగా ఉండే ఈ కాలువ ఆక్రమణను అడ్డుకోవాలి. చెరువులను నింపే కాలువ కట్టలను దున్నడంతో కాలువలు మట్టితో కూరుకుపోతున్నాయి. కాల్వలో ఉన్న పూడికను తీసి చెరువులు నిండేలా తగు చర్యలు తీసుకోవాలి.

ఐబీ అధికారులకు సమాచారమిస్తాం:

రామకృష్ణశర్మ, ఎంపీడీవో, మర్రిగూడ

కాలువల ఆక్రమణపై సమాచారాన్ని జిల్లా అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం. అలాగే సంబంధిత ఐబీ అధికారులతో చర్చించి కాలువలోని పూడికతీత పనులు చేయడానికి తగుచర్యలు తీసుకుంటాం.

రహదారిపై వరి నాట్లు వేసి నిరసన

జైకేసారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని జైకేసారం గ్రామంలో పలు వీధులు బురదమయంగా మారడంను నిరసిస్తూ ఆదివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. తేలికపాటి వర్షానికి వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయని, మురుగు కాల్వలు, సీసీరోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, సభ్యులు శివకుమార్, కిరణ్, విజయ్, దుర్గప్రసాద్, నవీన్, శ్రీధర్, సాయి, వంశీ పాల్గొన్నారు.



జైకేసారంలో బురదమయంగా మారిన వీధిలో వరినాట్లు వేస్తున్న యువకులు

కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను మూయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగయ్య

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్ మండల పరిధిలో కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను మూసి వేయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందని ఆశ పడిన చౌటుప్పల్ మండల పరిశ్రమలకు భరించలేని దుర్వాసన, రసాయనాలతో నిండిపోయిన నీళ్లు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంగు మారిన నీళ్లతో పంటలు పండడం లేదని, చర్మ వ్యాధులు వస్తున్నాయని, పాల దిగుబడి తగ్గిందని రైతులు గగ్గోలు పెడుతున్నా కాలుష్య నియంత్రణ శాఖ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించనట్లయితే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. పట్టణ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు ఉడుత రామలింగం, రహమాన్, సుధాకర్, నర్సింహ, పాపయ్య, బిక్షపతి, లింగస్వామి, అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: మండలంలోని కుర్మకొత్తగూడెం గ్రామంలో ఆదివారం బీరప్ప బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లకుర్మలు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యుడు బొళ్ల శివశంకర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి చెర్కుపల్లి నర్సింహ, గనం అంజయ్య, నర్సింహ, పాండు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి స్వర్ణకారుల వినతి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: నారాయణపురం మండలంలోని స్వర్ణకారులు ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల సమస్యలను ఎమ్మెల్సీకి వివరించారు. మండల కేంద్రంలో స్వర్ణ కారుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. చొల్లేటి యాదగిరి, కట్ల భాస్కర్, కొండోజు నర్సింహాచారి, రాచకొండ నిరంజన్‌చారి, వెంకటాచారి, నాగరాజు, రాంమూర్తిచారి, జ్ఞానేశ్వర్, బీష్మాచారి, రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్వర్ణకారులు

కొనసాగుతున్న భూనిర్వాసితుల ధర్నా

శివన్నగూడ (మర్రిగూడ), న్యూస్‌టుడే: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మర్రిగూడ మండలం చర్లగూడెం జలాశయం పరిధిలోని నర్సిరెడ్డిగూడెం భూనిర్వాసితులు చేస్తున్న ధర్నా ఆదివారానికి మూడోరోజుకు చేరుకుంది. పరిహారం చెల్లించిన అనంతరమే పనులు ప్రారంభించాలని, అప్పటి వరకు పనులు ముందుకు సాగనివ్వమని రైతులు పనులను అడ్డుకుంటున్నారు. దీంతో జలాశయం పనులు ముందుకు సాగడం లేదు. యంత్రాలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. జిల్లా అధికారులను కలిసినా తమకు ఎలాంటి హామీ ఇవ్వలేదని, దీంతో ధర్నా కొనసాగిస్తామని భూనిర్వాసితులు తెలిపారు. ధర్నాలో ఐతోగోని వెంకటయ్య, చంద్రయ్య, జితేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామలింగం, రంగారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కుట్టు'పై మహిళలకు శిక్షణ

● నేడు డా.ఏఎస్ నారాయణ చేతుల మీదుగా ధ్రువపత్రాల పంపిణీ


నారాయణపురంలో కుట్ట శిక్షణపై శిక్షణ పొందుతున్న మహిళలు

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఇంటి వద్ద ఉంటూ స్వయం ఉపాధి సాధించాలనే ఉద్దేశంతో నారాయణపురం మండల కేంద్రంలో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సహకారంతో మహిళలకు కుట్ట అల్లికలపై శిక్షణనిస్తూ చేయూతనిస్తున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సోమవారం డాక్టర్ ఏఎస్ నారాయణ చేతుల మీదుగా ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రాన్ని 2010లో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఏఎస్ నారాయణ ప్రారంభించారు. ఏడేళ్లుగా మహిళలు కుట్టు అల్లికలపై శిక్షణ పొందుతూ స్వయం ఉపాధి పొందుతున్నారు. మూడు నెలలకో బ్యాక్(30 మంది) చొప్పున శిక్షణ పొందుతున్నారు. కేవలం కుట్టు అల్లికల్లోనే కాకుండా మారుతన్న కాలానికి అనుగుణంగా నూతన డిజైన్లు, చీరలపై ఎంబ్రాయిడరీ, బేబీ జబ్బా, ఫ్లెయిన్ ఫ్రాక్, గాగ్ర, పంజాబీ, అనార్కలి డ్రెస్‌తో పాటు మరో 32 రకాల అంశాలను నేర్పిస్తున్నారు. వేసవి కాలంలో మహిళలకు, యువతులకు వివిధ రకాల కుట్టు అల్లికపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వేసవిలో బ్యాచ్‌కు 50 మంది చొప్పున శిక్షణ ఇస్తారు. ఇప్పటి వరకు ఈ కేంద్రంలో 1200 మంది యువతులు, మహిళలకు కుట్ట అల్లికలపై శిక్షణ పొందారు. శిక్షణ పొందిన వారిలో వందల మంది మహిళలు ఇంటి వద్దే ఉంటూ ఉపాధి పొందుతున్నారు. పలువురు యువతులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కుట్టు అల్లికలపై శిక్షణనిస్తూ.. ఉపాధి పొందుతున్నారు.


నారాయణపురంలో అల్లికలు నేర్చుకుంటున్న మహిళలు

1,200 మందికి శిక్షణ ఇచ్చాను



– పద్మావతి శిక్షకురాలు

ఇప్పటి వరకు 1,200 మంది మహిళలకు కుట్టు అల్లికలపై శిక్షణ ఇచ్చాను. చాలా మంది ఇంటి వద్దే ఉంటూ స్వయం ఉపాధి పొందుతున్నారు. నేను ఈ కేంద్రంలోనే శిక్షణ పొంది ఉపాధి పొందుతున్నాను. కొత్త డిజైన్ల రూపకల్పనతో శిక్షణ ఇస్తున్నాను. చాలా మంది మహిళలు పలువురి యువతులకు శిక్షణ కూడా ఇస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

ఎంబ్రాయిడరీకి ఆదరణ


ప్రస్తుత కాలంలో ఎంబ్రాయిడరీ చేసిన వస్త్రాలకు, చీరలకు ఆదరణ పెరిగింది. దీంతో ఎంబ్రాయిడరీ పని నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. సాధారణ చీరలు, డ్రెస్సులపై అద్భుతమైన డిజైన్లు రూపొందించి జీవనోపాధి పొందుతున్నారు. చమ్కీలు, కుందన్‌లు, లెస్‌సిల్క్, జరి దారాలు, సిల్వర్ వివిధ రంగుల దారాలు, అద్దాలు, ముత్యాలు, పూసలను ఉపయోగించి వస్త్రాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు.

పోరాటాల ద్వారా సాధించుకోవాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: పోరాటాల ద్వారా హక్కులను, కనీస వేతనాలను సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహ్మద్ పాషా కోరారు. చౌటుప్పల్‌లో ఆదివారం టీ-మాస్ ఆవిర్భావం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని పాషా విమర్శించారు. 2014 జూన్ 2న కనీస వేతనాల సవరణ దస్త్రం ప్రభుత్వం ముందుకు వెళ్లిందని, ఇప్పటికీ ఉత్తర్వులు విడుదల కాలేదని తెలిపారు. హక్కుల సాధన కోసం టీ-మాస్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో సీఐటీయు జిల్లా కోశాధికారి కీసరి నర్సిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు మాంద్ర శ్రీను, నందీశ్వర్, దాసు, జంగయ్య, ఈశ్వరయ్య, భాస్కర్, వెంకటేశ్, పాపయ్య, నర్సింహ పాల్గొన్నారు.

గట్టుప్పలలో కొనసాగుతున్న దీక్షలు

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే: గట్టుప్పలను మండలంగా చేయాలని కోరుతూ గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం నాటికి 321వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ మండలం ఏర్పాటయ్యే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని తెలిపారు. దసరా వరకు మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం, నాయకులు బాల్‌రెడ్డి, మల్లేషం, సత్తయ్య, రమేష్, రాములు, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


గట్టుప్పలలో నిరసన దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

నవ భారత నిర్మాణానికి కృషి చేయాలి

మర్రిగూడ, న్యూస్‌టుడే: భాజపా, బీజేవైఎం కార్యకర్తలు నవ భారత నిర్మాణం కోసం సంకల్ప దీక్షతో పని చేయాలని భాజపా రాష్ట్ర కోశాధికారి గంగిడి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం మర్రిగూడలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేవైఎం కార్యకర్తలు ప్రచార సారథులుగా పని చేస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. నియోజకవర్గానికి వందమంది చొప్పున ఎంపికచేసి వారికి వాట్సప్, ఫేస్‌బుక్‌లపై శిక్షణ ఇచ్చి ప్రచారానికి పంపించడం జరుగుతుందన్నారు. యువకులమీదనే భాజపా గెలుపు ఆధారపడి ఉందని, పార్టీ బలోపేతానికి కృషి చేసి నియోజకవర్గంలో భాజపా ఎమ్మెల్యేను గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభద్రతాభావంతో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికి సీట్లిస్తానని హామీలు ఇస్తున్నారన్నారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సోమ నర్సింహ, బత్తుల విజయ్, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, నగేష్‌గౌడ్, గోపాల్, సుభాష్, సైదులు, రామలింగం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గంగిడి మనోహర్‌రెడ్డి

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లో ఏబీవీపీ కార్యకర్తలు పాకిస్తాన్ ఉగ్రవాదం దిష్టిబొమ్మను ఊరేగించారు. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోని పోలీస్ కాంప్లెక్సుపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరిపి 8 మంది భారత భద్రతా సిబ్బందిని హతమార్చినందుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దిష్టిబొమ్మను జాతీయ రహదారిపై దహనం చేశారు. ఏబీవీపీ బాగ్ కన్వీనర్ పోలేపల్లి నవీన్, మండల కన్వీనర్ ఉప్పల మహేశ్, పట్టణ కార్యదర్శి పోలేపల్లి శ్రీకాంత్, వంశీ, రాజ్‌కుమార్, మల్లికార్జున్, గోపి, శివ, సందీప్ పాల్గొన్నారు.


చౌటుప్పల్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

గురునాథ్‌రెడ్డి సేవలు మరువలేనివి

మునుగోడు, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుడు కొండవీటి గురునాథ్‌రెడ్డి మునుగోడు ప్రాంత ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని స్వాతంత్ర్య సమరయోధుడు కొండవీటి జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం మండలంలోని పలివెల గ్రామంలో కొండవీటి గురునాథ్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా గ్రామ చౌరస్తాలో గురునాథ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భారతమ్మ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

డివిజన్ సెల్‌ఫోన్ డైరెక్టరీ

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లోని తెలుగుతల్లి సాహితీ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో డివిజన్ టెలిఫోన్ డైరెక్టరీ-2018 రూపొందిస్తున్నట్లు ఆ ప్రచురణ సంస్థ సంపాదకుడు గంజి నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, భూదాన్ పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వ కార్యాలయాల, అధికారుల, రాజకీయ పార్టీల, ప్రజా, కుల, సామాజిక, యువజన సంఘాల, సాహితీ సంస్థల, విద్యా, ధార్మిక, సేవా సంస్థల, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల, పోలీసు, అత్యవసర సేవల విభాగాల తాజా సెల్‌ఫోన్ నెంబర్లను సేకరించి 2018 నూతన సంవత్సరం ఆరంభంలో డైరెక్టరీని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

గణనాథుడికి ఘనంగా పూజలు


పుల్లెంల గ్రామంలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్థులు

మునుగోడు, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొల్పిన గణనాథుల వద్ద భక్తులు పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గౌడ యువసేన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని వద్ద తెరాస జిల్లా నాయకులు బొడ్డు నాగరాజుగౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మంగారి దేవాలయంలో నెలకొల్పిన వినాయకుని వద్ద నిర్వహించిన యజ్ఞం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చండూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వినాయకమంటపాల వద్ద నవరాత్రి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహిస్తున్నారు. పుల్లెంలలోని చౌరస్తాలో నెలకొల్పిన వినాయక మంటపం వద్ద రైతు సేవా సహకార బ్యాంకు ఛైర్మన్ బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. కాస్తాల గ్రామంలో సర్పంచి బొమ్మరబోయని ప్రేమలత కుటుంబ సభ్యులతో పూజలు చేపట్టారు.

మర్రిగూడ: గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎస్సై కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో పర్యటించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

కొయ్యలగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం): మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న స్వయంభు శ్రీలక్ష్మీ వరసిద్ధి వినాయక దేవస్థానం నందు ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పన్నాల శ్రీకాంత్‌రెడ్డి, పున్న సూర్యనారాయణ, కె.సందీప్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.


చౌటుప్పల్‌లో వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర జరుపుతున్న మారుతినగర్ భక్తులు


కొయ్యలగూడెంలో అన్నదానం చేస్తున్న భక్తులు

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లో ఆదివారం వినాయక నిమజ్జన శోభాయాత్ర జరిగింది. స్థానిక మారుతీ నగర్‌లో భక్తులు వినాయకుడిని ప్రతిష్ఠించి మూడు రోజులు ఘనంగా పూజలు చేశారు. ఆదివారం గణపతిని శోభాయమానంగా అలంకరించిన ట్రాక్టరుపై స్థానిక వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73580 90036, 73973 21499.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు పైగా ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కంII, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

ప్లాస్టిక్ హైడ్రాలిక్ & ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు. నెలకు అత్యధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. RJ ఎంటర్‌ప్రైజెస్. ✆ 82978 57211.

పేపర్ ప్లేట్స్ టి కప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 81795 38429.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆII, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సంII బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77995 18807.

FOR SALE

డ్రైలీవేర్, చిఫాన్, పెన్సిల్ క్రేప్, పాటూరు కాటన్, ఇక్కత్, కోటా, సికో, జియెూ శారీస్ అందుబాటు ధరలలో అమ్మబడును. Hyd Road, NLG. ✆ 91603 82884.

EDUCATION

ఒకే సంIIలో 10th, Inter, B.A., B.Com, B.Sc., MA, M.Com., M.Sc., MBA, BLIS, MLIS, Diploma, B.Tech పూర్తి. ★ UGC Approved University. ★ MAHARSHI Open College, 8374627898, 8977627898.

HEALTH CARE

LAPROSCOPIC

TNR **లాపరోస్కోపిక్** హాస్పిటల్. డాII T.నాగేశ్వరరావు (జనరల్ లాపరోస్కోపిక్ సర్జన్). అన్నిరకముల అపరేషన్లు చేయబడును. కడుపునొప్పి అపెండిసైటిస్, ఫైల్స్, హైడ్రోసిల్, హెర్నియా, లివర్ & కిడ్నీ వ్యాధులు. భాస్కర టాకీస్ సెంటర్, నల్గొండ. ✆ 99595 01027.

JOBS

Nirmaan Is Hiring For Project Managers/ Coordinators (Nlg, Guntur, Hyd) 2-5 Yrs Exp.✆:9912456348, thehr.vhl@gmail.com

Wanted Experienced Sales/ Collection Executives for DDF Partner of Bajaj Finance for 2 Wheeler in & Around Nalgonda & Miryalaguda. Ph: 7993769101, 7207297354. Mail: hr@padmasai.in

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మేళ్ళచెరువులో 8 గంII డ్యూటీకి 7,850/- మట్టపల్లిలో 12 గంII డ్యూటీకి 11,600/- ఫ్రీ రూం, క్యాంటీన్ మీల్స్. ✆ 93469 73791, 80995 93593.

సూర్య డయాగ్నొస్టిక్ సెంటర్, కోదాడలో పనిచేయుటకు మెడికల్ పరిజ్ఞానం కలిగి అల్ట్రాసౌండ్ స్కాన్ రిపోర్టింగ్ కొరకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 99089 94523.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గంIIలు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రి ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

భారత్ పెట్రోల్ బంక్, MLG రోడ్డు నందు పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. సెల్: 98488 38068, 70327 80198.

Wanted Physics (8th- 10th) & Nursery teacher to teach in K.S.Reddy Model School, Vidyanagar, Suryapet. Cont: 92470 53266.

Sansai Group, నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట నందు పనిచేయుటకు టాలీ అకౌంట్స్ 3 సంIIల Exp. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ 2 సంIIల Exp., సర్వీస్ అడ్వైజర్స్ 1 సంII అనుభవంగలవారు కావలెను. సంప్రII 91608 99951.

ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారికి సువర్ణావకాశం. ప్రముఖ టెలికాం కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటివ్స్ కలవు. సోమవారం, మంగళవారం ఇంటర్వ్యూకు హాజరు కావలెను. సంప్రII 98660 11836.

నల్గొండ పట్టణం హోటల్ మనోరమలో నాణ్యత గల ధమ్‌చాయ్, చాయ్ & కాఫీ చేయుటకు అనుభవజ్ఞులైన టీ మాస్టర్స్ కావలెను. సంII 94948 53902.

సాయిశక్తి నర్సరి వారికి జిల్లాలోని అన్ని గ్రామాల నుండి రైతులతో మంచి పరిచయాలు కలిగి ఉండిన రైతులకు అన్ని రకముల మొక్కలు మార్కెటింగ్ చేయుటకు కావలెను. ✆ 72889 33925.

Charms/ Tdition డిస్ట్రిబ్యూటర్, మిర్యాలగూడ నందు సేల్స్ సూపర్‌వైజర్ కావలెను. టూవీలర్ వారికి ప్రాధాన్యత. ✆ 70360 77999, 93939 82636.

లేడి కంప్యూటర్ ఆపరేటర్స్/ అకౌంట్ అసిస్టెంట్స్ (2) కావలెను. Tallyలో 1 సంII అనుభవం గలవారికి ప్రాధాన్యత. శ్రీ వెంకటలక్ష్మి మోటార్స్, సూర్యాపేట. ✆ 80087 28944, 93940 47080.

WANTED JOB

శ్రీసాయి హార్వెస్టర్ షోరూం, మిర్యాలగూడ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం. మీ బయోడేటాతో సంప్రII 99499 60899, 90106 83160.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్+ ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. 7799893899

FACULTY / TEACHERS

In Huzurnagar Teaching Experienced teachers required to handle high school Maths & Science subjects. ✆ 90005 60077, 90001 70077/ 99635 63057.

TOURS & TRAVELS

కాశీయాత్ర- కాశీ, ప్రయాగనైమిషారణ్యం,గయ 9రోIIవIIభోII 6000/- Oct-2 రామేశ్వరం,కన్యాకుమారి,మధురై,కంచి 8రోII 6200/-వIIభోII 7-9&20-9. సత్యసాయి సేవాసమాజ్ 9618933189

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శ్రీ స్వామికి శతఘటాభిషేకం

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకను ఆదివారం యాదాద్రి క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా బాలాలయంలో లక్ష్మీసమేతుడైన నారసింహుడికి అష్టోత్తర శతఘటాభిషేకం, అర్చన నిర్వహించారు. తొలుత శ్రీ స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి హారతితో నివేదించారు. సుగంధ ద్రవ్యాలతో కూడిన 108 కలశాల తీర్థాలను ఒకచోట చేర్చి అర్చకులు వేదమంత్రోచ్చరణలతో పూజలు జరిపి అనంతరం స్వామి, అమ్మవార్లను అభిషేకించారు.




శతఘటాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు ★ కల్యాణం తిలకిస్తున్న భక్తులు



బారులు తీరిన భక్తులు

అనంతరం తులసీదళాలతో అర్చన, కవచమూర్తులను స్వర్ణ పుష్పాలతో అర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నిత్యకార్యక్రమాల్లో భాగంగా బాలాలయ మండపంలో శ్రీ లక్ష్మీనరసింహుల కల్యాణాన్ని వైభవంగా చేపట్టారు. తొలుత శ్రీ సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. శాస్త్రోక్త పర్వాలతో కొనసాగిన కల్యాణోత్సవాన్ని భక్తులు తిలకించి అక్షింతలతోపాటు ఆశీర్వచనాలు పొందారు. మహామండపంలో అష్టోత్తరం, అలంకార సేవోత్సవాలు సంప్రదాయంగా కొనసాగాయి.

భక్తుల సందడి

యాదగిరిగుట్ట పట్టణం: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి నక్షత్ర శుభదినం కావడం, వారంతపు సెలవు దినం కావడంతో ఆదివారం యాదాద్రి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఎటుచూసినా భక్తులరద్దీతో యాదాద్రి క్షేత్రం పోటెత్తినట్లు మారింది. దీంతో క్షేత్రంలోని ధర్మ, ఆర్జిత దర్శన క్యూలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. సుమారు 30 వేలకు పైగా భక్తులు శ్రీ స్వామిని దర్శించుకున్నట్లు అధికారుల అంచనా. దీంతో దర్శనం కోసం గంటల తరబడి భక్తులు వేచి ఉన్నారు.

స్వామి వారి సన్నిధిలో ప్రముఖులు

యాదగిరిగుట్ట పట్టణం: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని బాలాలయంలో ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖ అదనపు కమిషనర్ జ్యోతి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం తెలిపి ప్రత్యేకదర్శన సౌకర్యం కల్పించారు. ఆలయంలో ఆమె అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వీరిని ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. పనులు బాగా నడుస్తున్నాయని కితాబిచ్చారు.

ప్రభుత్వ విప్ సునీత పూజలు

యాదాద్రి లక్ష్మీ నృసింహుడి సన్నిధిలో ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలానంతరం అర్చకులు ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

విదేశీయులు

రగ్బీ క్రీడకు చెందిన అంతర్జాతీయ శిక్షణ నిపుణులు (కోచ్‌లు) స్కాట్‌లాండ్, ఆస్ట్రేలియాకు చెందిన అలైన్స్, డేవిడ్ ఆదివారం యాదాద్రిని దర్శించుకున్నవారిలో ఉన్నారు.



దేవాదాయశాఖ అదనపు కమిషనర్ జ్యోతికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

ఆధ్యాత్మికం

యాదాద్రిలో నేడు

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బాలాలయంలో సోమవారం వేకువజామున 4 గంటలకు సుప్రభాతం, 4:30కు బిందెతీర్థం, ఆరాధన, 5 గంటలకు బాలబోగము, 5:30కు సర్వదర్శనాలు, 7:30కు నిజాభిషేకం, 8:15 గంటలకు సహస్రనామార్చన, 8:45కు శ్రీ సుదర్శన నారసింహ హోమం, దైవదర్శనాలు, 9 గంటలకు శివాలయంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, 10:30 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహుల నిత్య కల్యాణోత్సవం, 11 గంటలకు శివాలయంలో బిళ్వార్చన, మధ్యాహ్నం 12 గంటలకు నివేదన, అనంతరం దర్శనాలు, సాయంత్రం 6 గంటలకు జోడు సేవోత్సవం, రాత్రి 7:20 గంటలకు ఆరాధన, 7:30 గంటలకు అర్చన, 9 గంటలకు ఆరగింపు, 9:45 గంటలకు శయనోత్సవం, ద్వారబంధనం. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఉదయం 8, 10 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తారు.

పాతగుట్టలో...

యాదాద్రి దేవస్థానానికి అనుబంధంగా గల పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 5:30 గంటలకు ఆరాధన, బిందెతీర్థం, 6:15 గంటలకు బాలబోగము, 6:45 గంటలకు దర్శనాలు, 8 గంటలకు నిజాభిషేకం, 8:30 గంటలకు సహస్ర నామార్చన, 9 గంటలకు దర్శనాలు, మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగము, 12:30 గంటలకు దర్శనాలు, మధ్యాహ్నం ఒంటి గంటకు ద్వారబంధనం, 2 గంటల నుంచి ప్రత్యేక దర్శనాలు, 3 గంటలకు ఉభయ దర్శనాలు, సాయంత్రం 5:30 గంటలకు అలంకార సేవోత్సవం, 6:45 గంటలకు ఆరాధన, సహస్ర నామార్చన, 7:30 గంటలకు నివేదన, 8 గంటలకు ద్వార బంధనం.

పల్లె గుండెల్లో పేలుళ్ల మోత

(మొదటి పేజీ తరువాయి) తీసుకుంటున్నందునే పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పచ్చని పంటపొలాల నడుమ రహస్యంగా ఒదిగి పోయినట్లు ఉండే చిలకల గుట్టలో సాగుతోంది ఈ అక్రమం.

బోర్లు ఖాళీ...

నార్కట్‌పల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఓ కంకర క్వారీలో అనుమతికి మించి రాత్రిళ్లు పేలుళ్లు చేస్తూ పగటిపూట యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారు. దీంతో నార్కట్‌పల్లి, చౌటబావి, గోపలాయపల్లి, ఎం.



కరిగిపోతున్న చిలకల గట్టు

ఎడవల్లి, బట్టోనిబావిగూడెం, వట్టిమర్తి తదితర గ్రామాల్లో ప్రజలు నిత్యం ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. చప్పుళ్లకు చిన్నపిల్లలు నిద్రపోకుండా ఏడుస్తు న్నారు. చౌటబావి గ్రామంలో ప్రతి ఇంటికి పగుళ్లు పడ్డాయి. దీనికితోడు చుట్టూ పంటపొలాలు ఉండటంతో పాడైపోతున్నాయి. బోర్లు పూర్తిగా పూడిపోతు న్నాయి. పేలుళ్లతో భూగర్భజలాలు అడుగంటి లక్షల రూపాయలు వెచ్చించినా ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భారీ పేలుళ్లతో నార్కట్‌పల్లి పెద్దచెరువు కట్టకు సైతం పగుళ్లు వస్తున్నాయి.

అనుమతులు లేకుండా ...

నిత్యం ఇక్కడి నుంచి ముడిరాయిని తరలిస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే ఉండటంతో రహదారి ఎక్కగానే లారీని గుర్తించే పరిస్థితి లేదు. దీనికి తోడు రాజకీయ అండదండలు ఉండటంతో ఈ క్వారీ జోలికి ఎవరూ రావడం లేదు. క్వారీకి సంబంధించిన పేరు ఎక్కడా కనిపించదు. దీనిపై చర్యలు తీసు కోవాలని చౌటబావి గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సర్కారు ఆదాయానికి గండి ఇలా...

కంకర రాయి, చిప్స్‌కు టన్నుకు రాయల్టీ రూ.50 వరకు చెల్లించాలి. పెద్ద టిప్పర్‌లో 21 టన్నులు, చిన్న టిప్పర్‌లో 17 టన్నుల వరకు తీసుకెళ్లాలి. కానీ అందుకు రెండింతలు తీసుకెళతారు. దీంతో ప్రతి టిప్పర్‌లో 10 టన్నుల రాయిని ఎటువంటి రాయల్టీ చెల్లించకుండానే తీసుకెళుతున్నారు. 10 టన్నులు అదనంగా తరలిస్తే రూ.500 వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. అంటే నార్కట్‌పల్లి మండలంలో నిత్యం క్రషర్ మిల్లుల ద్వారా సుమారుగా 200 పైలుకు ట్రిప్పులు తరలుతున్నాయి. ఈలెక్కన నిత్యం ఒక్క నార్కట్‌పల్లి మండలంలోనే రూ.లక్ష వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఇలా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యాప్తంగా ఉన్న క్రషర్ల ద్వారా ఖజానా ఆదాయా నికి ఎంత నష్టం వాటిల్లుతుందో ఇట్టే ఊహించుకోవచ్చు. దీనికి తోడు రవా ణాకు ఎటువంటి అనుమతులు తీసుకోవడం లేదు. పక్కనే జాతీయ రహదారి ఉండటంతో ఒక్కసారి రహదారి పైకి ఎక్కితే ఎవరూ వాటిని గుర్తించడం లేదు.

క్వారీని నిలిపివేయాలి



లింగారెడ్డి, చౌటబావి

ఈ క్వారీలో భారీ శబ్దాలతో పేలుళ్లు చేస్తున్నందున ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే క్వారీ కార్యకలాపాలు నిలిపివేయాలి. పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టిం చుకోవడం లేదు. సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో సైతం ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఎప్పుడే ప్రమాదం జరుగుతుందో అనే భయంతో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. రాజ కీయ నాయకులు, అధికారులు నెలవారీ ముడుపులు తీసుకుంటూ వారికి అండగా ఉండటంతో ఇలా చేస్తున్నారు.

బోర్లు అడుగంటాయి



సుంకరి మారయ్య రైతు నార్కట్‌పల్లి

నాకు ఉన్నటువంటి 20 బోర్లతో వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగించేవాడిని. కానీ నేడు భారీ శబ్దా లకు బోర్లు పూడిపోయి నీరు అడుగంటింది. దీంతో వ్యవ సాయం చేయలేక నానా ఇబ్బందులు పడుతున్నాను. వ్యవసాయ పనుల్లో ఉన్నప్పుడు పేలుళ్ల వల్ల రాళ్లు వచ్చి పడుతుంటే చనిపో తామనే భయం వేస్తోంది. వెంటనే క్వారీపై అధికారులు దృష్టి సారించి పేలు ళ్లను ఆపేయాలి.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

విజయలక్ష్మి, తహసీల్దారు

అధిక మొత్తంలో పేలుళ్లు నిర్వహిస్తున్న క్వారీని పరిశీలించి అనుమతులకు విరుద్ధంగా వ్యవహరిస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. అధిక పేలుళ్ల వలన జరిగే ఇబ్బందులను సైతం వారికి తెలియజేస్తాం. తప్పు చేస్తే సహించేది లేదు.

పురపాలికల్లో సమ్మె సైరన్

(మొదటి పేజీ తరువాయి) నోటీసులు జారీ చేశారు. సమ్మె ప్రభావంతో పట్టణాల్లో చెత్త సేక రణ, రోడ్ల శుభ్రత నిలిచిపోనుంది. పట్టణ వీధు లన్నీ దుర్వాసన భరితంగా మారే అవకాశం ఉంది. మరో పక్క పట్టణాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. పారిశుద్ధ్య పనులు నిలిచిపోతే వినాయక మండపాల వద్ద అపరిశు భ్రత వాతావరణం నెలకునే అవకాశం ఉంది. ప్రజ లకు ఇబ్బందులు కలగకుండా సమ్మె కాలంలో చెత్త సేకరణకు మున్సిపాలిటీ అధికారులు ఇతర మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది.

కార్మికుల డిమాండ్లు..

హైదరాబాద్ కార్పొరేషన్‌లో కార్మికులకు పెంచిన వేతనాలు ఇక్కడ అమలు చేయాలి.

సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.

పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలను ఖచ్చితంగా నిర్వ హించాలి.

పెండింగ్ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

మున్సిపల్ కార్మికులకు రెండు పడకల గదుల ఇళ్లు మంజూరు చేయాలి.

కార్మికులందరికి సబ్బులు, నూనె, చెప్పులు, యూనిఫాంతోపాటు రక్షణ పరికరాలు అందించాలి.

సమ్మె బాటలో మొత్తం ఒప్పంద కార్మికులు

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడ, కోదాడ పుర పాలక సంఘాలు, హుజూర్‌నగర్, దేవరకొండ నగర పంచాయతీల పరిధిలో రోడ్లు, మురుగు కాల్వలు శుభ్రం చేసేవారు, చెత్త సేకరణ చేసే వాహనాల డ్రైవర్లు, చెత్త డంపింగ్‌యార్డులో పని చేసే కార్మికులు, వీధిదీపాల మరమ్మతులు, పార్కుల్లో పనిచేసే కార్మికులు మొత్తంగా కలిపి 1,244 మంది ఒప్పంద ప్రాతిపదికన పనులు చేస్తు న్నారు. వీరందరూ సమ్మె బాట పట్టారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీహెచ్ఎంసీలో ఒప్పంద కార్మికులకు వేతనాలు పెంచింది. అదే మాదిరిగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న తమకూ పెంచాలని కార్మికులు పలు మార్లు ఆందోళన చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాక పోవడంతో కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాలనే నిర్ణయానికి వచ్చాయి. ఐకాసగా ఏర్పడి మూకుమ్మ డిగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించాయి.

సమస్యల పరిష్కారానికి సమ్మె

దండెంపల్లి సత్తయ్య, సీఐటీయూ బాధ్యుడు

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. శాంతి యుతంగా ఆందోళన, నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వం స్పందించడం లేదు. విధిలేక సమ్మె చేస్తున్నాం. కార్మికులకు పట్టణ ప్రజలు సహక రించాలి.

రెగ్యులర్ సిబ్బందిని ఉపయోగిస్తాం

రాజేంద్రకుమార్, పురపాలక కమిషనర్, నల్గొండ

నల్గొండ మున్సిపాలిటీలో రాత్రి సమయంలో పనిచేసే రెగ్యులర్ సిబ్బందిని పారిశుద్ధ్య సేవ లకు ఉపయోగిస్తాం. అవసరమైతే కార్యాల యంలో పనిచేస్తున్న సిబ్బంది సేవలు సైతం వాడుకుంటాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటాం.

నిలిచిపోనున్న 268 టన్నుల వ్యర్థాల సేకరణ

మున్సిపాలిటీల్లో కార్మికుల సమ్మె ఫలితంగా నిత్యం దాదాపు 268 టన్నుల చెత్త, వ్యర్థాల సేకరణ నిలిచిపోనుంది. అంటే రెండు రోజుల పాటు సమ్మె కొనసాగితే 536 టన్నుల చెత్త, వ్యర్థాలు పట్టణ వీధుల్లో పేరుకుపోయి అపరిశుభ్రంగా దర్శనమిచ్చే అవకాశం ఉంది.

కరిగిపోయిన కాలం

(మొదటి పేజీ తరువాయి) నాలుగు రోజులే సమయం ఉంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తాయనే వాతావరణ పరిశోధన సంస్థ అంచనాలు ఫలించడం లేదు. నిత్యం ఆకాశం వంక చూడటం నిరాశ చెందడం అన్న దాతకు అలవాటైంది. మూసుర్లు, జల్లులతో జలాశయాలు నిండుతాయన్న ఆశలు కనుచూపు మేర కనిపించడంలేదు. దాంతో బోర్లు, బావులే తప్ప ఇతర సాగునీటి వనరులు లేని రైతులు ప్రత్యామ్నాయం చూసుకోవడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. ఆగస్టు చివరి నాటికి నాట్లు పూర్త యితే ఇబ్బందిలేదు. జులై చివరి నాటికే వరినాట్లు వేసుకోవాలని ముదురు నార్లు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆగస్టు చివరి వరకు నాట్లు వేసుకోవచ్చని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సెప్టెంబర్ వచ్చిందంటే వరిసాగు వద్దని చెప్తున్నారు. రైతులు ఇవేమీ పట్టించుకో కుండా సాగర్ నీరు వస్తుందనే ఆశతో నార్లు ముదిరిపోతున్నా వాటిని పెంచుతున్నారు.

స్వల్ప కాలిక ఆరుతడి పంటలు వేసుకోవాలి

సాగర్ ఆయకట్టులో సాగునీరు లేకపోతే మెట్ట పంటలే దిక్కు. స్వల్ప కాలిక వంగడాలను ఎంచుకుని మెట్ట పంటల సాగుచేయడం వలన రబీ సీజన్‌కు అందివచ్చేలా ఆదాయం పొందవచ్చు. ప్రధానంగా సెప్టెంబర్ చివరి, అక్టోబర్ మొదటి వారంలో వేసుకోవడానికి అనేక రకాలయిన ఆరుతడి పంటలు ఉన్నాయి. అంతర పంటలుగా సాగుచేసుకోవడంతో పాటు నేరుగా విత్తుకునే వీలుంటుంది. సెప్టెంబర్‌లో అలసంద, ఉలవ, కంది (కొత్తరకం స్వల్పకాలిక వంగడాలు), కుసుమ, ఆముదాలు వేసుకో వచ్చు. డ్రమ్‌సీడర్‌తో, శ్రీవరి సాగు పద్ధతిలో (స్వల్పకాలిక వంగడాలు) మొదటి వారంలో సైతం వేసుకోవడానికి అవకాశం ఉంది. రైతులు వాతావరణం మార్పులు గుర్తించి తగు విధంగా పంటలు సాగుచేయా లని, భవిష్యత్ ఇబ్బందులు పడకుండా నష్టం వాటిల్లకుండా చూసుకోవా లని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

ఆరుతడి పంటలు వేసుకోవచ్చు

టి.యాదగిరిరెడ్డి శాస్త్రవేత్త, గడ్డిపల్లి

రైతులు మూస పద్ధతులకు స్వస్తి చెప్పి నూతన యాజమాన్య విధా నాలు పాటించాలి. వరి తప్ప వేరే వేసుకోమనే అపోహ నుంచి బయ టపడాలి. సెప్టెంబర్‌లో మెట్ట విత్తనాలు వేసుకుంటే ఖర్చు తక్కువగా. . ఆదాయం ఎక్కువగా పొందొచ్చు. అంతరపంటలుగా అనేక వంగడాలు వేసుకునే అవకాశం ఉంది.

ప్రధాని మోదీది ప్రజారంజక పాలన: భాజపా

నీలగిరి, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన ప్రజారంజకంగా సాగుతోం దని భాజపా జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండలం చెర్వుగ ట్టుకు చెందిన పలు వురు యువకులు నల్గొండలోని పార్టీ కార్యాలయంలో కాషాయ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. భాజపాలో చేరిన వారిలో రేగట్ట రాజు, దానియల్, వెంకటేశ్వర్లు, శంకర్, ప్రవీణ్ ఉన్నారు. కార్యక్రమంలో మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు పోతులపాటి అరుణ, వినోద, సరిత తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి

మంచికి మారుపేరు 'మానాయికుంట'

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల సామేలు

మానాయికుంట(అడ్డ గూడూరు), న్యూస్‌టుడే: మంచికి మారుపేరుతో పాటు అభివృద్ధికి చిహ్నం మానాయికుంట గ్రామ మని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల సామేలు అన్నారు. ఆది వారం మండలంలోని మానాకుంట గ్రామంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి కోలాట బృందం సభ్యులకు చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. రానున్న బతుకమ్మ పండుగ వేడుకలకు సీఎం కేసీఆర్ దారిద్ర్య రేఖకు దిగువనున్న ఆడపడుచులకు రాష్ట్ర వ్యాప్తంగా చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాలలో మొక్క నాటారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి కడారి సైదులు, మందుల విజయ, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కోలాట బృందం సభ్యులకు చీరలు పంపిణీ చేస్తున్న మందుల సామేలు

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వారికి ప్రత్యేక గుర్తింపు

నూతనకల్, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కల్పిస్తుందని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. నిజాంలకు వ్యతిరేకంగా బండెనకబండికట్టి ఏ బండ్లపోతవు కొడుకో నైజాం సర్కరోడా అంటూ పాటపడిన నూత నకల్ మండలం వెంకేపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి యాదగిరి సంబంధికులను ఆదివారం ఆయన కలిసి మాట్లాడారు. దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు మాత్రం సెప్టెంబరు 17 స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. నిజాం లకు వ్యతిరేకంగా పోరాడినవారికి గుర్తింపుకల్పించ కుండా తమ అమరత్వాన్ని పార్టీలు తమ సొంత ప్రయోజనానికి వాడుకున్నాయని విమర్శించారు. అంతకుముందు గణేశ్ ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్ర మంలో భాజపా జిల్లా అధ్యక్షుడు కొంతం సత్యనా రాయణరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి జీడి భిక్షం, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కాసోజు మధ నాచారి, మద్ది సంజీవరెడ్డి, కాప రవికుమార్, బీమిడి రాంరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు శంకర్‌నా యక్, తదితరులు పాల్గొన్నారు.



వెంకేపల్లిలో బండి యాదగిరి బావతో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

ఊపిరిలూదిన ఉద్దీపన

ప్రభుత్వ బడులకు మంచి రోజులొచ్చాయి. రూ.వేలకువేల బోధన రుసుము వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలల సంకెళ్లు తెంచుకుంటున్న పిల్లలు సర్కారు బడులకు సై అంటున్నారు. ప్రభుత్వ విద్యాలయాలను నిలబెట్టేందుకు నకిరేకల్ నియోజకవర్గంలో ప్రారంభించిన 'ఉద్దీపన' కార్యక్రమం ఫలితమిది. ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తుండటంతో ప్రైవేట్‌ను వదిలి క్రమంగా విద్యార్థులు సర్కారు బడిబాట పడుతున్నారు. కొన్ని పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా కేరళ టీచర్లను నియమించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంతో పేదకుటుంబాలపై ఆర్థికభారంతో తగ్గుతోంది.

-నకిరేకల్, న్యూస్‌టుడే

- సర్కారు బడుల బలోపేతానికి రూ.కోటితో ప్రత్యేక కార్యక్రమం
- ఆంగ్ల మాధ్యమంలో బోధన
- పెరిగిన విద్యార్థుల సంఖ్య
- దాతల చేయూతతో ముందుకు..



కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న చిన్నారులు



నకిరేకల్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎల్‌కేజీ చిన్నారులకు పాఠాలు చెబుతున్న కేరళ ఉపాధ్యాయిని

ఆంగ్ల మాధ్యమ విద్యను పూర్వప్రాథమిక స్థాయిలో నాణ్యంగా అందించేందుకు 'ఉద్దీపన'ను అమలుచేస్తున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నేతృత్వంలో ఈ ప్రత్యేక కార్యక్రమం రూపుదిద్దుకుంది. నకిరేకల్ నియోజకవర్గంలోని నార్కట్‌పల్లి మండలంలో 33, చిట్యాల మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాలలో గతేడాది ఆంగ్ల మాధ్యమంలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీని ప్రయోగాత్మకంగా మొదలు పెట్టారు. ఎల్‌కేజీ, యూకేజీ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, టై, బెల్టులు ఇలా ప్రైవేట్‌కు దీటుగా అన్ని సదుపాయాలు కల్పించారు. దీనికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, దాతలు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే సంపూర్ణ ఆర్థిక సహకారం అందించడంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కేజీ బోధన విజయవంతమైంది. ప్రత్యేకంగా వలంటీర్లను నియమించి ప్రభుత్వంతో సంబంధం లేకుండా వారికి సొంతంగా వేతనాలు చెల్లించారు. ఈ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీల్లో 324 మంది, 1 నుంచి 5 వరకు ఆంగ్ల మాధ్యమంలో 2,915 విద్యార్థులు చేరారు.

గత ఫలితాల స్ఫూర్తితో..

- గతేడాది ఫలితాల స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వంద పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ తరగతులు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల్లోకి తరలింలించి బడులకు ప్రాధాన్యం కల్పించారు.
- ఉద్దీపన అమలుచేస్తున్న ప్రాథమిక పాఠశాలల్లో రెండున్నరేళ్ల నుంచి ఐదేళ్ల వయసు పిల్లలను చేర్చుకున్నారు. వీరిని ఆయా పాఠశాలల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేశారు.
- వంద పాఠశాలల్లోని ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలందరికి పాఠ్య పుస్తకాలను ఉద్దీపన కమిటీయే కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేసింది.

సర్కారు బడుల్లో 6,283 మంది విద్యార్థులు...

ఉద్దీపన ద్వారా నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూరు, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట మండలాల్లో ఈ విద్యాసంవత్సరంలో ఎల్ కేజీ, యూకేజీలో 2,213 మంది చిన్నారులు చేరారు. ఉద్దీపన ప్రభావంతో ప్రాథమిక పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతుల ఆంగ్ల మాధ్యమంలో 4,070 మంది విద్యార్థులు చదువుతున్నారని కన్వీనర్, ఎంఈవో జి. చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వీరిలో అధికశాతం మంది ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారే ఉన్నారని వివరించారు.

పర్యవేక్షణకు నిపుణుల కమిటీ

ఉద్దీపన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షులుగా నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు సభ్యులుగా 'నియోజకవర్గ ఉద్దీపన కమిటీ'ని ఏర్పాటు చేశారు. దీనికి సలహాదారులుగా ఎమ్మెల్సీ పూల రవీందర్, డీఈవో, ఎన్‌ఐఆర్డీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎ.విజయ్‌కుమార్, రాజేంద్రనగర్ ఈసీటీ సీనియర్ ఫ్యాకల్టీ బి.రాఘవేంద్రరావు, డైట్ లెక్చరర్, ఆంగ్లమాధ్యమ నిపుణులు మంగారెడ్డి, మదర్‌థెరిస్సా గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ జులియన్ పొలిశెట్టి ఉన్నారు. కన్వీనర్‌గా నకిరేకల్ మండల విద్యాధికారి జి. చంద్రశేఖర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.

స్ఫూర్తి



నకిరేకల్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే, ఎంఈవో

సీఎం ఆశయ స్ఫూర్తితో...

-వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్

పేద కుటుంబాలపై పిల్లల చదువుల ఆర్థిక భారం తగ్గించి, ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ఉద్దీపన అమలుచేస్తున్నాం. ఇది రాష్ట్రానికే ఆదర్శంగా మారింది. ఇతర జిల్లాల్లోనూ దీనిని అమలుచేసేందుకు 30 ఎన్‌జీవో సంస్థలు, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇటీవల హైదరాబాద్‌లో సమావేశమై నన్ను ఆహ్వానించారు. ఇక్కడ అమలువుతున్న ఉద్దీపన గురించి తెలుసుకున్నారు. కేజీ నుంచి పీజీ వరకు అందరికి ఉచిత నాణ్యమైన విద్యను అందించాలనే సీఎం కేసీఆర్ ఆశయం స్ఫూర్తిగా దీనిని అమలు చేస్తున్నాం. ఉద్దీపన అమలవుతున్న పాఠశాలల్లో పిల్లలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు ఇతర సదుపాయాలు కల్పించాలని వివిధ సంస్థలు, దాతలను, ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులను కోరుతున్నాం.

భారం తప్పింది..

-వి.నాగమణి, విద్యార్థి తల్లి, నకిరేకల్



మాది పేద కుటుంబం.. గతేడాది మా బాబు వర్షిత్‌కుమార్‌ను నకిరేకల్‌లోని ప్రైవేట్ పాఠశాలకు పంపించాం. ఎల్‌కేజీకి రూ. 6,500 ఫీజు తీసుకున్నారు. పుస్తకాలకు మరో రూ. 700 వసూలుచేశారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీల్లో చేర్చుకుంటున్నారని తెలిసి చేర్పించాను. ఫీజు, పుస్తకాల ఖర్చు లేకపోవడంతో మా కుటుంబానికి ఆర్థిక భారం తప్పింది.

మంచి అవకాశం

-వి.వి.శాస్త్రి, హెచ్‌ఎం, ప్రాథమిక పాఠశాల, నకిరేకల్



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, వాటిని నిలబెట్టుకునేందుకు ఉద్దీపన మంచి కార్యక్రమం. మా బడిలో ఎల్‌కేజీ, యూకేజీ ప్రారంభించాం. 38 చిన్నారులు చేరారు. పాఠ్య పుస్తకాలు, కేరళ విద్యా వలంటీర్లను ఉద్దీపన కమిటీ ఏర్పాటు చేసింది. డ్యూయల్ డెస్క్ బెంచీలు కావాలని కోరాం. వాటిని సమకూర్చేందుకు కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.

నిధులు ఇలా..

పాఠశాలలకు రూ.10 కోట్లు

ఉద్దీపన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఈ ఏడాది జులైలో నకిరేకల్‌కు వచ్చిన ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు రూ. 10 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలను పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు ప్రస్తుతం సిద్ధం చేస్తున్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో వరకు ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమాన్ని అందిస్తోంది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ బోధించేందుకు, ఆ సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వ నిబంధనలు అంగీకరించవు. ఫలితంగా ఈ బోధనలో వంద మంది వలంటీర్ల వేతనాలు, పుస్తకాలు, ఇతర సదుపాయాలకు ఏటా రూ. కోటికిపైగా ఖర్చువుతుందని గుర్తించారు. ఈ నిధులను దాతలు, ఎమ్మెల్యే సమకూర్చుతున్నారు.

- ఎమ్మెల్యే వీరేశం తన ఏడాది వేతనం నుంచి రూ. 20 లక్షలు అందిస్తున్నారు.
- వేముల సోషల్ సర్వీసు ఫౌండేషన్ (ఎన్ ఆర్ఐ ట్రస్ట్) రూ.50 లక్షలు అందించేందుకు ముందుకు వచ్చి ఇప్పటికే రూ. 25 లక్షలు అందజేసింది. మిగతా నిధులను దాతల ద్వారా సమీకరిస్తున్నారు.

వసతి గృహాలకు రక్షిత నీరు

- ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు
- నల్గొండ జిల్లాకు 33 మంజూరు

గంటకు 100 లీటర్ల శుద్ధజలం సరఫరా

చందంపేట, న్యూస్‌టుడే: ఫ్లోరైడ్ నీటికి స్వస్తిపలికి రక్షితనీరు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం. ప్రభుత్వ వసతిగృహాల్లో, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాల్లో వసతి పొందుతున్న బాలబాలికలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషిచేస్తోంది. ఇందుకు సర్వశిక్ష అభియాన్ నిధుల నుంచి ఒక్కొక్క ఆర్వోప్లాంట్‌కు రూ.1.5 లక్షలు చొప్పున నల్గొండ జిల్లాలో పక్కా భవనాలున్న 22 కస్తూర్బా విద్యాలయాలకు ఆర్వో ప్లాంట్లు మంజూరయ్యాయి. 74 ప్రభుత్వ గిరిజన వసతిగృహాల్లో 19 గిరిజన ఆశ్రమ వసతిగృహాలున్నాయి. ఇందులో ఫ్లోరైడ్ పీడిత గ్రామాల్లోని 11 వసతిగృహాల్లో విద్యార్థులకు మంజూరైన ఆర్వో ప్లాంట్ల ద్వారా రక్షిత మంచినీరు అందనున్నాయి. ప్లాంట్లు కేటాయించని వసతిగృహాల్లో కొనుగోలు చేసుకొని విద్యార్థులకు అందించాల్సి ఉందని జిల్లా గిరిజన సహాయ సంక్షేమ అధికారి పాండునాయక్ తెలిపారు. ఆర్వోప్లాంట్ వినియోగంపై పాఠశాల సిబ్బందికి అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించిన తర్వాతే రక్షిత మంచినీరును వినియోగించాలని ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఆర్వోప్లాంట్‌లో వినియోగించే రసాయనాలు ఎక్కువగా వినియోగించినా, తక్కువగా వాడినా భవిష్యత్తులో బాలబాలికలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. దీంతో శిక్షణ అనంతరం నీటి శుద్ధి కేంద్రాలను వినియోగించాలని సూచించారు.

జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలతోపాటు బాలికలు అత్యధికంగా విద్యనభ్యసిస్తున్న వసతిగృహాలు, కస్తూర్బా విద్యాలయాలను అధికారులు గుర్తించి ఆ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. జిల్లాలో కొనసాగుతున్న కస్తూర్బా విద్యాలయాల్లో 22 పాఠశాలకు మొదటి ప్రాధాన్యత కల్పించి తద్వారా మారుమూల మండలమైన చందంపేట, నేరడుగొమ్ము, అడవిదేవులపల్లి, దామరచర్ల, తుర్కపల్లి తదితర మండలాల్లో ఆశ్రమ వసతి గృహాలకు ఆర్వోప్లాంట్లు మంజూరు చేశారు. ఒక్కొక్క కేంద్రంలో గంటకు 100 లీటర్ల రక్షిత నీరు(ప్యూరిఫైడ్ వాటర్) అందించే సామర్థ్యం గల పరికరాలను పంపిణీ చేశారు. త్వరలోనే వసతి పొందుతున్న బాలబాలికలకు శుద్ధజలం అందనుంది. గొంతు తడుపుకునేందుకు గతంలో ఇబ్బందులు పడిన బాలబాలికలు రక్షిత మంచినీరు అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



చందంపేట కస్తూర్బా బాలిక గురుకుల విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్



తెల్దేవరపల్లి గ్రామంలో ఆశ్రమ వసతి భవనం

మంచి నిర్ణయం తీసుకున్నారు

-రాజేశ్వరి, కస్తూర్బా విద్యార్థిని, చందంపేట



ఫ్లోరైడ్ నీటితో రకరకాల ఇబ్బందులు ఎదుర్కొన్నాం. చాలా రోజుల తర్వాత ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. పౌష్టికాహారంతోపాటు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ఆనందంగా ఉంది. శుద్ధజలం అందించనున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

అదృష్టవంతులుగా భావిస్తున్నాం

-అఖిల, కస్తూర్బా విద్యార్థిని



గొంతు తడుపుకునేందుకు వ్యవసాయ పొలంలోని బావులు, వీధుల్లోని చేతిపంపులను ఆశ్రయించి పడరాని పాట్లు పడ్డాం. ఫ్లోరైడ్ నీటికి స్వస్తి పలికి సురక్షితమైన మంచినీటిని అందించనుండటంతో అదృష్టవంతులుగా భావిస్తున్నాం. చదువుకునే సమయంలో ఓ వైపు మంచినీటిని సమకూర్చుకునే ఆలోచనలో చదవలేకపోయాం. పౌష్టికాహారం, సురక్షితమైన నీటిని అందిస్తుండటంతో సమయం ఆదా కానుంది. కష్టపడి చదువుకుంటాం.

త్వరలో వినియోగంలోకి వస్తుంది.

-పాండునాయక్, జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి, నల్గొండ

జిల్లాలోని వసతిగృహాలకు మంజూరైన ఆర్వో ప్లాంట్ సెప్టెంబరు మొదటి వారంలో పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తాం. వసతిగృహాల్లో, కస్తూర్బా విద్యాలయంలో ఆర్వోప్లాంట్‌ను నడిపే సిబ్బందికి కేంద్రం వినియోగం, రసాయనాలు వినియోగించే విధానం తదితర అంశాలపై వారం రోజుల పాటు శిక్షణ అందించనున్నాం. ఆర్వోప్లాంట్ మంజూరుకాని వసతిగృహాలకు రక్షిత మంచినీరు కొనుగోలు చేసుకొని విద్యార్థులకు అందించాలి. ఇందుకు నిధులూ అందజేస్తున్నాం.

కళాఖండాల సిరిమంతుడు

- హస్తకళల్లో రాణిస్తున్న సిరిపురం యువకుడు
- వివిధ ఎగ్జిబిషన్‌లలో ప్రదర్శన

సిరిపురం (రామన్నపేట), న్యూస్‌టుడే: హస్తకళలో నైపుణ్యతను సాధించి ఆకట్టుకునే వస్తువులు తయారు చేస్తూ అలరిస్తున్నారు సిరిపురం గ్రామానికి చెందిన ఏలె పృథ్వీరాజ్. ఏకలవ్యుడి తరహాలో సాధన అందమైన అనేక రకాల వస్తువులు తయారు చేసి ఎగ్జిబిషన్‌లలో ప్రదర్శిస్తూ ఆకట్టుకుంటున్నారు. హస్తకళలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూనే తాను తయారు చేసిన వస్తువుల విక్రయంతో ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నం చేస్తున్నాడీ కళాకారుడు.

ఎగ్జిబిషన్ స్ఫూర్తితో...

కొంత కాలం క్రితం నల్లగొండలో హస్తకళలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన అందమైన రకరకాల వస్తువులు తనను ఆకర్షించాయని, ఆనాటి ఆకర్షణతోనే తాను హస్తకళపై ఆసక్తి పెంచుకున్నానంటున్నారు పృథ్వీరాజ్. ఆ స్ఫూర్తితో చెక్క తదితర వస్తువులతో పలు రకాల వస్తువుల తయా చేస్తున్నారు.

ఏకలవ్యుడి తరహాలో...

రకరకాల వస్తువుల తయారీపై ఇంటి వద్ద ఏకలవ్యుడి తరహాలో సాధన చేశారు పృథ్వీరాజ్. ఎగ్జిబిషన్‌లో వివిధ స్టాళ్లను సందర్శించి వస్తువుల తయారీ విధానం వివరాలు వివరాలు సేకరించి మూడు నెలల పాటు ఇంటి వద్దనే నిరంతరం సాధన చేశారు. ప్రస్తుతం ఆకర్షించే వస్తువులను తయారు చేయటంలో నైపుణ్యాన్ని చాటుతున్నారు. స్థానికంగా అందుబాటులో ఉండే వస్తువులను సేకరించి రకరకాల కళాఖండాలను సృష్టిస్తున్నారు పృథ్వీరాజ్. 2015 నుంచి ఈ కళాకృతులను తయారు చేస్తున్నారు. ప్రధానంగా టేకు కలప, ఇత్తడి, రాగి తదితర లోహాలను ఉపయోగించి వివిధ రకాల వస్తువులు తయారీలో ప్రతిభను చాటుతున్నారు.



సిరిపురంలో చెక్కతో వస్తువులు తయారు చేస్తున్న పృథ్వీరాజ్

ఆకట్టుకునే కళాఖండాలు

పృథ్వీరాజ్ తయారు చేసే వస్తువులు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. వీటిలో రకరకాల ఆకృతిలో గిఫ్ట్ ఆర్టికల్స్, కీ చైన్‌లు, పేరు, నంబరు ప్లేట్లు, చెక్కలతో చిన్న పిల్లలకు ఆటవస్తువులు లాంటి కళాకృతులను తయారు చేస్తున్నారు. ఎగ్జిబిషన్ స్టాళ్లలో వినియోగ దారులు ఎంపిక చేసుకున్న కీచైన్ వంటి వస్తువులను కేవలం 15 నిమిషాలలోగా తయారు చేసి ఇవ్వటం ఇతని ప్రత్యేకత.

ఎగ్జిబిషన్‌లో ప్రదర్శన...

పృథ్వీరాజ్ తయారు చేసిన వస్తువులను పలు ప్రాంతాలలో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ హ్యాండ్‌క్రాఫ్ట్ సంస్థ నిర్వహించే ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు గుంటూరు, తిరుపతి, నెల్లూరు, రాజమండ్రి, మంగళూరు (కర్ణాటక) తదితర అనేక నగర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లలో వస్తువులు ప్రదర్శిస్తుంటారు. ప్రతి నెలలో తప్పని సరిగా మూడు ఎగ్జిబిషన్లలో స్టాళ్లను ఏర్పాటు చేస్తుంటాడు. ఒక్కో ప్రదర్శన ద్వారా రూ.10వేలు వరకు సంపాదిస్తుంటారు. ఎవరో వస్తారని నిరీక్షించకుండా కళాకృతులతో ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తున్నారు పృథ్వీరాజ్.

జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నదే లక్ష్యం

-ఏలె పృథ్వీరాజ్, సిరిపురం

హస్తకళల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నదే నా లక్ష్యం. ఇందుకు వృత్తి నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించుకోవటానికి ప్రత్యేకంగా శిక్షణ తీసుకోవాలనుకుంటున్నాను. ఇందుకు ప్రభుత్వం సహకరించాలి. మాలాంటి వారికి ఆర్థికంగా ప్రోత్సాహం ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. తయారు చేసే వస్తువులకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలి.



పృథ్వీరాజ్ తయారు చేసిన కీచైన్‌లు

ఆదర్శం

సేవను తలచి.. ఏకతాటిపై నిలిచి

- చేనేత విద్యార్థులకు ఉపకార వేతనాలు
- పేద వధూవరులకు సాయం
- ఆదర్శంగా నిలుస్తున్న పద్మశాలి సేవా సమాజ ట్రస్టు

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: చేనేతల ఆత్మహత్యలు వారిని కలిచివేశాయి. రోజంతా శ్రమిస్తున్నా.. అందుకు తగిన ప్రతిఫలం దక్కక దినదిన గండంగా బతుకుతున్న తోటి నేత కుటుంబాల జీవన స్థితిగతులు వారిని ఆలోచింప జేశాయి. ఆర్థికంగా ఇబ్బందులతో పద్మశాలి పేద కుటుంబాల పిల్లలు చదువుకోవటం లేదని గుర్తించి వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. చేయి చేయి కలిపి సొంత డబ్బును పోగుచేసి పద్మశాలి సేవా సమాజ ట్రస్టుగా ఏర్పడ్డారు సూర్యాపేట పట్టణంలోని పలువురు పద్మశాలీయులు. తమ కులస్థుల చిన్నారులు చదువులో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, చదువు సామగ్రిని, పేద వధూవరుల పెళ్లితంతుకు కావల్సిన సామగ్రిని ఉచితంగా అందజేస్తున్నారు. వృద్ధులకూ వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థికంగా చేయూతనిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సంఘం నేపథ్యం..

పద్మశాలి పేద కుటుంబాలను నిర్ణయించుకొని 1983లో పదకొండు మంది కలిసి పద్మశాలి సేవా సమాజ ట్రస్టుగా ఏర్పడ్డారు. దీనికి వ్యవస్థాపక అధ్యక్షుడు పెండెం రాములు, ప్రస్తుత అధ్యక్షుడు పెండెం పాండు, ఉపాధ్యక్షుడు యలగందుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు, చల్లమల్ల వెంకటరమణ, పెండెం చంద్రశేఖర్, మానుపురి రాములు, అప్పం శ్రీరాములు, ముశం రవికుమార్, రావిరాల మల్లయ్య, డా. పెండెం శివకుమార్. వీరే స్వతహాగా కొన్ని డబ్బులను కూడబెట్టి సహాయనిధిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సొమ్ముతో సూర్యాపేట పట్టణంలో ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేశారు. పేదవారికి సహాయం చేయాలంటే మరిన్ని నిధులు అవసరమని భావించి ఆ స్థలంలో పద్మశాలి భవనం నిర్మించి దుకాణ సముదాయంగా మార్చారు. ప్రతినెల ఆ భవనం ద్వారా అద్దెల రూపంలో వస్తున్న డబ్బులతో సంఘటిత నిధిగా ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు.



ట్రస్టు ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న జిల్లా పాలనాధికారి కె. సురేంద్రమోహన్

చేపట్టిన సేవ కార్యక్రమాలు..

పద్మశాలి సేవా సమాజట్రస్టు ఆధ్వర్యంలో ఆరేళ్లుగా ప్రతి విద్యార్థికి రాత పుస్తకాలు, పెన్నులు, పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్నారు. రెండేళ్లుగా పదో తరగతి, ఇంటర్మీడియేట్‌లో ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి వారి ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సాహకంగా రూ. 2,116ను అందజేస్తున్నారు. పేద వధూవరుల పెళ్లికి రూ. 5,116లతో పుస్తె, మెట్టెలు, చీర అందిస్తూనే వారి భవనంలోని ఫంక్షన్ హాలులో వివాహం జరిగేటట్లు అన్ని వసతులనూ సమకూరుస్తున్నారు. ఏటా 350 మంది చొప్పున ఆరేళ్లుగా మొత్తం 2100 మంది విద్యార్థులకు విద్యాభ్యసన సామగ్రిని పంపిణీ చేశారు ఏడాది నుంచి 30 మందికి ఉపకార వేతనాలు అందించారు.

పద్మశాలి పేద కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో..

-పెండెం పాండు, పద్మశాలి సేవా సమాజ ట్రస్టు అధ్యక్షుడు



పద్మశాలి కుటుంబాలలో ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి ఉపకార వేతనాలను అందజేస్తున్నాం. ప్రభుత్వం సహకరించి స్థలాన్ని ఇస్తే వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి ఆసరా లేని వృద్ధులను మా సంఘం తరపున ఆదుకుంటాం. పేదవారికి సంఘం ద్వారా సహాయం అందించడం సంతోషంగా ఉంది. వైద్యం చేయించుకోలేని కుటుంబాలకూ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాం.

అందరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి

-పెండెం వెంకటేశ్వర్లు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి



పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తే చదువులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకుంటారు. అన్ని దానాల కంటే కన్యాదానం గొప్పది. అందుకే వధువుకు పుస్తె, మెట్టెలు, చీరలను అందజేస్తున్నాం. ఈ సేవా కార్యక్రమాలను చూసి మిగతా వారూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుంటున్నారు.

ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింతగా రాణిస్తారు

-బి.పూజిత, ఉపకార వేతనం పొందిన విద్యార్థిని



ఉపకార వేతనం పొందడం వల్ల నాలాంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారు. ప్రతిభ కలిగిన వారిని ఆర్థికంగా ఆదుకుంటే వారు ఉన్నతంగా రాణిస్తారు. ట్రస్టు సేవా కార్యక్రమాలు చూసి ఎంతో మంది దాతలు ముందుకు వస్తున్నారు. నేనూ ఉన్నత స్థాయికి చేరుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటాను.

రగ్బీ క్రీడపై శిక్షణ

ఆలేరు, న్యూస్‌టుడే: ఆలేరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులకు ఆదివారం రగ్బీ ఆటపై అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. విదేశీ క్రీడాకోచ్‌లు రగ్బీపై అవగాహనను కల్పించారు. న్యూజిలాండ్, వేల్స్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ దేశాలకు చెందిన శిక్షకులు డేవిడ్, ఆలివ్, ఇన్‌ఫ్లవర్, జేన్స్‌లు సుమారు 25మంది విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రగ్బీ క్రీడ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శేషు మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ రగ్బీ క్రీడను మనదేశంలో ప్రచారం చేయడానికి 'గెట్ ఇన్‌టు రగ్బీ' పేరిట విదేశీ కోచ్‌లతో రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలల్లో అవగాహన, శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. రానున్న ఐదు సంవత్సరాలలో రగ్బీ క్రీడను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేసేట్లు అసోసియేషన్ పక్షాన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శోభ, వ్యాయామ ఉపాధ్యాయులు పూసలోజు కృష్ణ, పూల నాగయ్య సుమలత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



రగ్బీ ఆటపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న విదేశీ క్రీడా శిక్షకులు

సామాజిక స్పృహ కలిగి ఉండాలి

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రతి ఉద్యోగి, అధికారి తన వృత్తి ధర్మాన్ని పాటించటంతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్ అన్నారు. గ్రూప్-2, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చి విద్యార్థులను తీర్చిదిద్దిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ సీఐ ఏడుకొండలు బదిలీపై వెళ్లిన సందర్భంగా జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండలోని అఖిల్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ విద్య విజ్ఞానాన్ని అందిస్తుందని చెప్పారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ డైరెక్టర్ అబ్బనబోయిన అజయ్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ విధి నిర్వహణతో పాటు సామాజిక స్పృహతో సేవలందించడం అభినందనీయమన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ బెల్లి యాదయ్య, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ యాదవ్, ఓయూ బీసీ ఐకాస రాష్ట్ర ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, గుండెబోయిన జానయ్యయాదవ్, కాశీరాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఏడుకొండలును సన్మానిస్తున్న కృష్ణయాదవ్, జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు

వస్త్ర వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

నీలగిరి, న్యూస్‌టుడే: వస్త్ర వ్యాపారుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని మర్చంట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు గట్టు శ్యాంసుందర్ అన్నారు. ది నల్గొండ జిల్లా మర్చట్స్ అసోషియేషన్ నూతన కమిటీ సభ్యులతో ఆదివారం స్థానిక స్టే ఇన్ హోటల్ సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా కార్యదర్శి జెల్లా గణేష్, కోశాధికారి చెరుపల్లి నవీన్, ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ గండూరి శంకర్, అమ్మనబోలు ప్రకాష్, బుసిరెడ్డి మల్లీశ్వర్‌రెడ్డి, కర్నాటి సురేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. డీఈఓ కార్యాలయం నుంచి పెద్దగడియారం, రామగిరి మీదుగా మున్సిపాలిటీ ఆవరణలోని ప్రొ.జయశంకర్ విగ్రహం వరకు సాగింది. ఎం.అంజిరెడ్డి, వి.భిక్షంరెడ్డి, కె.వీరరాఘవులు, బుచ్చిరాములు, ప్రభాకర్, ఎన్.చంద్రశేఖర్‌రావు, కె.శంకర్, కంకణాల లింగారెడ్డి, జి.భీమయ్య, యూసుపుద్దీన్, నాగవెల్లి ఉపేందర్, మల్లిఖార్జున్, నరేందర్‌రెడ్డి, యాదగిరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



నల్గొండలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

బాలల సంఘాలకు
బాలారిష్టాలు

కమిటీలు నిర్వర్తించాల్సిన బాధ్యతలు..

అటకెక్కిన మంత్రి మండలి!

కొరవడిన అజమాయిషీ.. కనిపించని పర్యవేక్షణ

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలు నేర్పించడానికి మూడేళ్ల క్రితం రాష్ట్ర విద్యాశాఖ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పాఠశాలలోని విద్యార్థుల భాగస్వామ్యంతో బాలల సంఘాలను, వాటితో పలు కమిటీలను ఏర్పాటు చేయాలి. మరోవైపు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ, పాలనపై అవగాహన కల్పించేందుకు పిల్లలే మంత్రులుగా మంత్రి మండలి ఏర్పాటుకు మూడేళ్ల క్రితం కేంద్ర మానవ వనరుల శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే పాఠశాలల్లో బాలల సంఘాల ఊసే కన్పించడం లేదు. మంత్రి మండలి ఏర్పాటు ప్రక్రియ పడకేసింది. అసలు బాలల సంఘాలు ఏమిటి..? మంత్రి మండలి ఏంటనే విషయాలు కూడా తెలియని విద్యార్థులు ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

వలిగొండ, న్యూస్‌టుడే

సమాచార కమిటీ: పాఠశాలలో ప్రార్థన సమయంలో వార్తలు చదవడం, జనరల్ నాలెడ్జి, సూక్తులు, నేటి ప్రశ్న, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూనే పత్రికల్లో వచ్చే సమాచారాన్ని విద్యార్థులకు తెలిసేలా నోటీసు బోర్డుపై రాయాలి.

క్రమశిక్షణ కమిటీ: విద్యార్థులందరూ ప్రార్థనా సమయం నుంచి బడి ముగిసే వరకు క్రమశిక్షణగా ఉండేలా ఈ కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులు నిత్యం సమదుస్తులు ధరించడం, మధ్యాహ్న భోజనంలో, విరామ సమయంలో క్రమశిక్షణతో ఉండేలా చూడాలి.

గ్రంథాలయ కమిటీ: పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాల్ని నిర్వహించాలి. విద్యార్థులకు కేటాయించిన కాలాంశంలో లేదా విరామ కాలంలో గ్రంథాలయాన్ని సద్వినియోగం పరుచుకునేలా చూడటం, సంఘ ప్రతినిధులు పిల్లలకు అవసరమైన పుస్తకాలిచ్చి వాటిని చదివిన తర్వాత భద్రపరచడం, కథలు చదివిన తర్వాత వారితో రాయించడం తదితర పనుల్ని చేయాలి.

ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణ కమిటీ: పాఠశాల ఆవరణలో హరితహారం పెంపొందించడం, మొక్కలు నాటి సంరక్షించడం, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత తెలియజేయడం, గోళ్లు కత్తిరించుకోడం, భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవడం, వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ఈ కమిటీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది.

ఆహార కమిటీ, మధ్నాహ్న భోజనం: మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం సక్రమంగా ఉండేలా చూడటం, విద్యార్థులు అందరూ మధ్నాహ్న భోజనం చేసేలా చర్యలు తీసుకోవడం వీరి విధి. భోజనంలో నాణ్యతా లోపాలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలి. అందరినీ వరుస క్రమంలో ఉంచి వడ్డించేలా చూడాలి.

సాంస్కృతిక, క్రీడల కమిటీ: బోధనతో పాటు సహపాఠ్యాంశ కార్యక్రమాల్లో ఈ కమిటీ విద్యార్థులకు సహాయకంగా ఉంటుంది. జాతీయ పండుగల సమయంలో కార్యక్రమాలు, ఆటలు, సభలు, సమావేశాల నిర్వహణ బాధ్యతలో సభ్యులు భాగస్వాములవుతారు.



ఉమ్మడి నల్గొండ జిల్లాలో..

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 2,294 ప్రాథమిక, 288 ప్రాథమికోన్నత, 680 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 3.23 లక్షల మంది విద్యార్థులు విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. మొత్తం 3,262 పాఠశాలలు ఉండగా ఇందులో 90 శాతం పాఠశాలల్లో బాలల సంఘాలు, మంత్రి మండలి వంటి కార్యక్రమాలు అమలు కాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

పరిశీలిస్తాం

రోహిణి, డీఈవో, యాదాద్రి భువనగిరి జిల్లా

బాలల సంఘాలు, మంత్రి మండలి ఏర్పాటుకు సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యం జరుగుతుందనే విషయాన్ని పరిశీలిస్తాం. అందుకు అనుగుణంగా చర్యలు చేపడతాం.

నీరుగారుతున్న వైనం


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చక్కటి ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో బాలల సంఘాలు, మంత్రి మండలి ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసినా ఈ కార్యక్రమాల ఆర్భాటం ప్రారంభోత్సవాలకే పరిమితం కావడంతో అజమాయిషీ లోపించింది. ఫలితంగా పాఠశాలల్లో కమిటీల ఏర్పాటు ప్రక్రియ పడకేసింది. మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండటంతో ఆయా కమిటీల పరిధిలో బాధ్యతలు నిర్వహించేందుకు కొరత సమస్య వేధిస్తుందనే వాదన కూడా వినిపిస్తున్నప్పటికీ మండల కేంద్రాలతో పాటు విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లోనూ బాలల సంఘాలు, మంత్రిమండలి ఏర్పాటు వంటి కార్యక్రమాలు నీరుగారిపోతున్నాయనే విమర్శలు లేకపోలేదు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయుడు

ప్రధాన ఉద్దేశాలు

బాలల భాగస్వామ్యంతో బాలల సంఘాల్ని ఏర్పాటు చేసి వ్యవస్థ పట్ల పాలనాపరమైన అనుభవాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం, సామాజిక స్పృహ నింపుతూ పర్యవేక్షణ, అజమాయిషీ వంటి అంశాల పట్ల అవగాహన పెంపొందించడం, విద్యార్థులే పాఠశాలల్ని నిర్వహించుకునే స్థాయిలో తీర్చిదిద్దడం.. వంటివి ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. తమ బడిని స్వచ్ఛ పాఠశాలగా మార్చుకునేందుకు ఆరు రకాల సంఘాల పేరుతో బాలల సంఘాలు ఏర్పాటు చేశారు. ఒక్కో సంఘంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఐదుగురి నుంచి పది మంది వరకు సభ్యులు ఉంటారు. వీరితో పాటు ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు వీరికి మార్గదర్శనం చేయాల్సి ఉంది. మరో వైపు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ పాఠశాల నిర్వాహణ కోసం ప్రతీ పాఠశాలలో మంత్రి మండలి ఏర్పాటుకు కేంద్ర మానవ వనరుల శాఖ మూడేళ్ల క్రితమే జీవో జారీ చేసింది. ఇందులో ఆరుగురు మంత్రులు ఉండేలా సభ్యులను నియమించాల్సి ఉంటుంది. స్వచ్ఛ పాఠశాల ఏర్పాటులో వీరు ఉపాధ్యాయులకు సంధాన కర్తలుగా ఉంటారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, మధ్యాహ్న భోజనం, గ్రంథాలయ నిర్వహణ, విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించడం, విద్యార్థులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం, సహపాఠ్యాంశ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉండటం మంత్రి మండలి ప్రధాన బాధ్యత. విద్యార్థులు కేవలం పాఠశాలకు వచ్చి చదువుకోవడమే కాకుండా పాఠశాల నిర్వహణ, ఇతర అంశాల్లోనూ భాగస్వాములు కావడం, బడి నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా నాయకత్వం విద్యార్థి దశ నుంచే పెరిగే అవకాశాలు ఉంటాయి. బృంద నైపుణ్యాలు కూడా పెరిగి వారి బంగారు భవితకు బాటలు వేసుకునే వీలుంటుంది.



అర్ధాంతర చదువులకు అర్థవంతమైన ముగింపు

చదువుకోవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేకపోయిన వారికి... చదువు మధ్యలో ఆపేసిన వారికి... మధ్యలో బడి మానేసి పనులు చేస్తున్న వారికి.... పరీక్షల్లో తప్పి ఇక చదువు చాలులే అనుకుని ఇంటివద్దనే ఉన్నవారికి... కుటుంబ అవసరాల కోసమో, వ్యక్తిగత అవసరాల కోసమో ఏదో ఒక కూలి పని లేదా ఇతర పనులలో నిమగ్నమై చదువు ఆపేసిన వారికి... చదువు విలువ తెలియక వదిలేసి వెళ్లి... మళ్లీ తిరిగి చదువుకోవాలనుకున్న వారికి... ఇలా రకరకాల వ్యక్తులకు చదువుకోవాలన్న ఆసక్తి ఉండి చేస్తున్న పనులు చేసుకుంటూనే సెలవుల్లో చదువుకునే అవకాశం కల్పిస్తున్నది తెలంగాణ ఓపెన్ స్కూల్. ఎంతోమంది చదువుకోవాలనుకున్న వారి కోసం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్‌లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. *నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే:*

సార్వత్రిక విద్య ప్రవేశాలకు ఆహ్వానం..

ఎస్ఎస్సీ, ఇంటర్‌లో అడ్మిషన్ల ప్రక్రియ షురూ

నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలో ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్‌కు సంబంధించి 100 స్టడీ సెంటర్లు ఉన్నాయి. మండలానికి రెండు, మూడు చొప్పున డిమాండ్ సౌకర్యాలను బట్టి ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లు ఏర్పాటు చేశారు. తెలంగాణ సార్వత్రిక విద్య ఆధ్వర్యంలో చేపట్టే ఈ ప్రవేశాల ద్వారా చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. రెగ్యులర్ ఎస్ఎస్సీ, ఇంటర్ సమానంగా ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్‌ను నిర్వహిస్తున్నారు.



ఓపెన్ ఎస్ఎస్సీకి 58 స్టడీ సెంటర్లు..

గత విద్యాసంవత్సరం ఎస్ఎస్సీకి సంబంధించి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లో మొత్తం 58 స్టడీ సెంటర్లు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత సంవత్సరం మొత్తం 3,221 మంది ఓపెన్ ఎస్ఎస్సీలో ప్రవేశాలు పొందారు. ఓపెన్ ఎస్ఎస్సీలో నల్గొండ జిల్లాలో 29 స్టడీ సెంటర్లు, సూర్యాపేట జిల్లాలో 16, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 13 స్టడీ సెంటర్లు ఏర్పాట్లు చేశారు. వీటి ద్వారా అభ్యర్థులకు బోధన అందిస్తారు.

ఓపెన్ ఇంటర్‌లో 42 స్టడీ సెంటర్లు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లో ఓపెన్ ఇంటర్‌కు మొత్తం 42 స్టడీ సెంటర్లు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 22 స్టడీ సెంటర్లు, సూర్యాపేట జిల్లాలో 16 స్టడీ సెంటర్లు, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 4 స్టడీ సెంటర్లు ఉన్నాయి. మూడు జిల్లాల్లో కలిపి ఓపెన్ ఇంటర్‌లో మొత్తం 2,644 మంది గత సంవత్సరం ప్రవేశాలు పొందారు.

ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

2017-18 విద్యాసంవత్సరంలో ఓపెన్ ఎస్ఎస్సీ, ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలకు ప్రకటన జారీ అయ్యింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ల ద్వారా విద్యాభ్యాసం చేయవచ్చు. ప్రవేశాల కోసం షెడ్యూల్ ప్రకటించింది. ఈనెల 17 నుంచే దరఖాస్తుల అమ్మకం ప్రారంభమైంది. నూతనంగా ప్రవేశాలు పొందాలనుకునే వారు సమీపంలోని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ల నుంచి దరఖాస్తు ఫారం తీసుకోవాల్సి ఉంటుంది. పూర్తి చేసిన దరఖాస్తుకు సంబంధిత ధ్రువపత్రాలు జత చేసి ఓపెన్ స్కూల్ సంస్థ కోఆర్డినేటర్‌కు నిర్ణీత వ్యవధి లోపు సమర్పించాలి లేదా మీసేవ కేంద్రాల ద్వారా పంపించవచ్చు.

పదోతరగతి ఓపెన్ స్కూల్ దరఖాస్తు ధర రూ.100 ఇంటర్మీడియట్ దరఖాస్తు ధర రూ.200.

దరఖాస్తుల విక్రయం, సమర్పించే తేదీలు ఇలా..

దరఖాస్తుల అమ్మకం: స్టడీ సెంటర్ల ద్వారా ఇప్పటికే ప్రారంభమైంది. 2017 సెప్టెంబర్ 14 వరకు కొనసాగనుంది.

ఆలస్య రుసుముతో దరఖాస్తుల అమ్మకం సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 14 వరకు కొనసాగుతుంది.

పూర్తి చేసిన దరఖాస్తులను మీసేవ కేంద్రాల ద్వారా సెప్టెంబర్ 21 వరకు ఆన్‌లైన్ చేయించుకోవచ్చు.

అవకాశాన్ని ఉపయోగించుకోవాలి..:

ఏలే చంద్రమోహన్, డీఈఓ

ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. అభ్యర్థులు జిల్లాలోని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ల ద్వారా దరఖాస్తులు తీసుకుని ఆన్‌లైన్‌లో నిర్ణయించిన ఫీజులు చెల్లించి పూరించిన దరఖాస్తును తిరిగి సమర్పించాలి. మరిన్ని వివరాలకు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లను సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి.

సదావకాశం..:

మంగళ, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్

చదువు ఆపేసిన వారికి, చదువుకోవాలనుకునే వారికి ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్ మంచి అవకాశం. సెప్టెంబర్ 21 వరకు సమీపంలోని మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫీజుల వివరాలు ఇలా

వివరాలు	ఎస్ఎస్సీ ఫీజు	ఇంటర్ ఫీజు
ప్రాస్పెక్టస్, దరఖాస్తు పత్రం ఫీజు	రూ. 100	రూ.200
ప్రవేశాల ఫీజు (ఓసీ జనరల్ అభ్యర్థులకు)	రూ.1,000	రూ.1,100
అడ్మిషన్ ఫీజు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులు, మాజీ సైనిక ఉద్యోగులు, మహిళలకు)	రూ.600	రూ.800

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి గుర్రంపోడు వాసి

అంతర్జాతీయ విద్యాసదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానం

గుర్రంపోడు, న్యూస్‌టుడే: గుర్రంపోడు యువకుడికి లండన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి పిలుపు అందింది. డిసెంబరు 11 నుంచి 14 మధ్య జరిగే లండన్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ అండ్ ఎడ్యుకేషన్ (ఎల్ఐసిఈ-లైస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ విద్యాసదస్సులో పాల్గొనేందుకు అవకాశం లభించింది. గుర్రంపోడుకు చెందిన కొల్లి సుందర్‌కుమార్ అంతర్జాతీయ జర్నల్స్‌లో ఎడిటర్ బోర్డు సభ్యుడు. హైదరాబాద్‌లోని అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థలో రసాయనశాస్త్రం ఆచార్యునిగా పనిచేస్తున్నారు. రసాయశాస్త్రంలో సుమారు 20 పైగా జర్నల్స్ ప్రచురితమయ్యాయి. ఇటీవల ఆయనకు వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ యంగ్ ఫ్యాకల్టీ ఆఫ్ కెమికల్ సైన్సు అవార్డును అందజేసింది. గతనెలలో ఆయన భారతదేశంలో ఉన్నతవిద్యకు సంబంధించిన (క్వాలిటీ స్టాండర్డ్స్ ఆఫ్ అక్రిడిటేషన్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా) పరిశోధన పత్రాలను కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి పంపారు. దానిని అక్కడి ఉన్నతస్థాయి మేధావుల కమిటీ పరిశీలించినట్లు ఇటీవలే సమాచారం అందింది. అదే విశ్వవిద్యాలయం నుంచి రెండ్రోజుల క్రితం ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే విద్యాసదస్సులో పాల్గొనాలని ఆహ్వానం పంపారు. విద్యాసదస్సులో భారతదేశంలోని ఉన్నతవిద్య యూజీసీలో భాగమైన నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సెల్ (నాక్) ప్రామాణిక అంశాలపై కొల్లి సుందర్‌కుమార్ ప్రసంగించనున్నారు. అందులో విద్యావిషయక అంశాలు, విద్య నేర్పటం, మూల్యాంకనం, కొనసాగింపు, వినూత్న పద్ధతులు తదితర అంశాలు ప్రసంగంలో చోటుచేసుకోనున్నాయని ఆయన వెల్లడించారు.


కొల్లి సుందర్‌కుమార్

వరదనీటితో తెగిన పిల్లాయిపల్లి కాల్వకట్ట

నీట మునిగిన 25 ఎకరాల పత్తి, 15 ఎకరాల వరి

సుంకెనపల్లి(చిట్యాల),న్యూస్‌టుడే: ఎగువప్రాంతంలో కురిసిన వర్షంతో వరదనీరు ఉధృతంగా రావడంతో సుంకెనపల్లి శివారులో పిల్లాయిపల్లి కాల్వ కట్ట ఆదివారం తెగిపోయింది. దీంతో వరదనీరు కట్ట పరిసరాల్లోని వరి, పత్తి చేలలోకి చేరింది. దీంతో సుమారు 25 ఎకరాల పత్తి, 15 ఎకరాల వరి చేలు నీట మునిగిపోవడంతో పాటు ఇసుక మేట వేసింది. కల్వర్టు కింద నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రంధ్రాల్లో చెత్తచెదారం నిండిపోయి ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన నీరు దిగువ భాగంలోకి వెళ్లలేక కట్ట తెగిపోయి నీరంతా పొలాల్లోకి మళ్లింది. ఆదివారం కట్ట వద్దకు వచ్చిన ఐబీ డిప్యూటీ ఈఈకి కట్ట తెగే ప్రమాదం ఉందని వివరించినట్లు రైతులు తెలిపారు. విషయం తెలిసి కట్ట ప్రాంతాన్ని నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరిశీలించారు. సంబంధిత అధికారికి ఫోన్‌చేసి నష్టనివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కట్టను సందర్శించిన వారిలో సర్పంచి ఆవుల అయిలయ్య, మదర్‌డెయిరీ ఛైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, తెరాస నాయకులు రాచకొండ కృష్ణయ్య, వనమా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.


సుంకెనపల్లి శివారులో తెగిన కాల్వ కట్ట

దేవరకొండలో ప్రతిభావంతులకు కొదవలేదు: జడ్పీ ఛైర్మన్


రాక్షసుడు సినిమా ట్రైలర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్ నేనావత్ బాలునాయక్

దేవరకొండ, న్యూస్‌టుడే: రాక్షసుడు సినిమా ట్రైలర్ ఊహించిన దాని కంటే చాలా అద్భుతంగా ఉందని జడ్పీ ఛైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం స్థానిక విజ్ఞాన్‌భవన్‌లో ఆ చిత్రం ట్రైలర్‌ను జడ్పీ ఛైర్మన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండలో ప్రతిభావంతులైన యువకులకు కొదవ లేదని, ఇలాంటి చిత్రాలు తెరకెక్కించినప్పుడే వారిలోని కళానైపుణ్యం వెలుగులోకి వస్తుందన్నారు. దర్శకుడు వి.ఎస్.వాసు మాట్లాడుతూ అటు ఏడుతరాలు, ఇటు ఏడు తరాలు చెప్పుకునేలా రాక్షసుడును చిత్రీకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సినీ హీరో చందు, ఎడిటర్ నర్సింగ్‌రాథోడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, కృష్ణకిశోర్, ప్రసన్నకుమార్, మహాలక్ష్మయ్య, గోపాల్‌రాథోడ్, చౌహాన్, శివరాజ్, పౌల్, నాగేశ్వర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతా: ఉత్తమ్

వజినేపల్లి (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏ ప్రభుత్వంపైనైనా పోరాడటానికి సిద్ధమని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలంలోని పులిచింతల జలాశయం వద్ద ఆదివారం నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పత్రికా స్వేచ్ఛకు కట్టుబడి ఉండాలన్నారు. మీడియాలో గ్రామీణ విలేకరుల బాధ్యత గొప్పదని అభివర్ణించారు. వెనకబడిన తరగతుల వారి సంక్షేమం కోసం ప్రభుత్వంపై పోరాడాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐజేయూ జనరల్ సెక్రెటరీ దేవులపల్లి అమర్, ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి నరేందర్‌రెడ్డి, కె.సత్యనారాయణ, ఎన్.శేఖర్, విరాహత్ అలీ, ఆంజనేయులు, సుబ్బారావు, చలసాని శ్రీనివాసరావు, మిక్కిలినేని శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x}+2$ ii) $5x^{1/3}+3$

iii) $4x^{-1}+\frac{1}{x^2}$ iv) $1+x^2+x^3+x^4+.....$

v) $\sqrt{-2}\,x^2+5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2+5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5, \sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3,\ 5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1,\ 5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as ax + b where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; 4ac = 4 × 2 × 5 = 40 > 9.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined

5) None of these



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number = $\frac{1}{4} \times 2960 = 740$

∴ First number × $\frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number = $\frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 = $\frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square = $\frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle = $\frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వెల్లుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యిలతో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)'గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్రతీకే అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్‌ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్‌ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1-ఎ	6-ఎ	11-డి	16-ఎ	21-ఎ
2-బి	7-ఎ	12-ఎ	17-సి	22-డి
3-డి	8-బి	13-డి	18-సి	23-డి.
4-సి	9-సి	14-ఎ	19-డి	
5-బి	10-బి	15-సి	20-డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకు ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.

★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.

★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయిరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.

★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.



> కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
> – అబ్దుల్ కలాం

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2

అదివెవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?

a




b



c



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లు ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: పార్థు

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!



టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు **చిలిపి ప్రశ్న:** 'ముద్ర' **చెప్పుకోండి చూద్దాం:** 1. నోయిడా 2. ముంబయి **అది ఎవరు:** a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

ప్రదర్శనలతో పశు సంపదకు ప్రోత్సాహం

ఒంగోలు జాతి ఎడ్ల పోటీలో వక్తలు



ఎడ్ల యజమానులకు జ్ఞాపికలను అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌బాబు

గ్రామీణ ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పోటీ ప్రదర్శనలతో ఒంగోలు జాతి పశు సంపదకు ప్రోత్సాహం ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు అన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడులోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన పోటీలు ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు వ్యవసాయ విభాగంలో ప్రదర్శన పోటీలను ప్రారంభించి, రెండు పళ్ల విభాగంలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందించారు. ఈ నగదును గుంటూరు, కొత్తపేటకు చెందిన జి.ప్రసాద్‌బాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అనిల్‌చౌదరి (సిద్ధాంతి), తెదేపా నాయకులు జి.వెంకటేశ్వరరావు, వట్టిచెరుకూరు మండలం చమళ్లమూడికి చెందిన ఎం.మల్లేశ్వరరావు, ప్రత్తిపాడు వాసి కె.వెంకట్రామయ్య జ్ఞాపకార్థం కుమారుడు కె.సురేష్ బాబు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సి.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు డి.భాగ్యారావు, తెదేపా మండల అధ్యక్షులు జి.శివరామప్రసాదు హాజరయ్యారు.

6 పళ్ల విభాగంలో గుంటూరుకు మొదటి స్థానం... 6 పళ్ల విభాగం పోటీలో మొత్తం 11 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవలూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు ఎడ్ల జత ప్రథమ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు పమిడి అంజయ్య చౌదరి, సొసైటీ అధ్యక్షులు కాకాని సురేష్ బాబు చెప్పారు. రెండో స్థానంలో తెలంగాణ రాష్ట్రం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేంద్రరెడ్డి ఎడ్ల జత నిలిచింది. తృతీయ స్థానంలో మేకా కృష్ణమెహన్, వేమూరి మౌర్య చంద్ర ఎడ్లజత (ఘంటసాల, కృష్ణా), నాలుగో స్థానంలో చింతలపూడి రామారావు ఎడ్లజత (గొల్లపూడి గ్రామం, పర్చూరు మండలం, ప్రకాశం), అయిదో స్థానంలో మోజాల వెంకట దుర్గారావు ఎడ్ల జత (పెట్రువారిపాలెం గ్రామం, నర్సరావుపేట, గుంటూరు) నిలిచాయని నిర్వాహకులు వివరించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ చాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటొ, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: ఛోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా (Maa): **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: ఉదయం: 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ప్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, మధ్యాహ్నం: 01-23 ఐపీ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, సాయంత్రం: 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షాలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ



పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకుపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయలోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైఫర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు



పల్లాకు తెగులు సోకిన పైరు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

ఉద్ధృతంగా ప్రవహిస్తున్న మూసీ



మానాయికుంట వద్ద మూసీ



జాజిరెడ్డిగూడెం వద్ద ..

అడ్డగూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని మానాయికుంట వద్దగల మూసీవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గత రెండురోజులుగా హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వాగు నీటితో పరవళ్లు తొక్కుతుంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల నుంచి వ్యర్థాలు మూసీవాగులో కలుస్తుండటంతో నీరంతా నల్లగా మారింది. పిల్లర్లు నీటితో నిండి పనులకు ఆటంకంగా మారడంతో వంతెన పనులు నిలిపివేసినట్లు గుత్తేదారు తెలిపారు.

జాజిరెడ్డిగూడెం: రెండురోజులుగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో మూసీ నదికి వరద ప్రవాహం ఉద్ధృతమైంది. దీంతో జాజిరెడ్డిగూడెం- వంగమర్తి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశముందని, రాకపోకలు కొనసాగించొద్దని అధికారులు చెబుతున్నారు.



నక్షత్ర తాబేలును పరిశీలిస్తున్న న్యాయమూర్తి శ్రీసుధ

న్యాయమూర్తుల పూజలు

బూరుగడ్డ(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లా బూరుగడ్డలోని ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీసుధ, ఉమ్మడి నల్గొండ జిల్లా న్యాయమూర్తి తిరుమలరావు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మట్టపల్లి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు వచ్చిన సందర్భంగా బూరుగడ్డ ఆలయాన్నీ సందర్శించారు. అనంతరం ఆలయంలో ఉన్న నక్షత్ర తాబేలును పరిశీలించారు. హుజూర్‌నగర్ న్యాయమూర్తి ఎన్. మంజుల, సర్పంచి రాధిక దేశ్‌ముఖ్, అరుణ్‌కుమార్, గూడెపు శ్రీనివాస్, యరగాని రామస్వామి ఈవో ఎంపీ లక్ష్మణ్‌రావు, హరీశాచార్యులు పాల్గొన్నారు.

మట్టపల్లి(మఠంపల్లి), న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లా మట్టపల్లి లక్ష్మీనృసింహుని హైదరాబాద్ మెట్రోపాలిటన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీసుధ ఆదివారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. తెల్లవారు జామున 5.30 గంటలకు స్వయంభువునికి జరిగిన అభిషేకాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి ముందు చీఫ్ జడ్జి దంపతులకు ఆలయ ఛైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, ఈవో పి.యాదగిరి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గోదాదేవి సన్నిధిలో న్యాయమూర్తి దంపతులకు అర్చకులు పట్టువస్త్రాలు బహూకరించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. హుజూర్‌నగర్ జూనియర్ సివిల్‌జడ్జి మంజుల తదితరులు ఆమె వెంట ఉన్నారు. ఆలయంలో ఉదయం 9.30 గంటలకు స్వాతీ నక్షత్ర శుభ ఘడియలను పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనృసింహునికి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నల్గొండ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని నల్గొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. ఆదివారం నల్గొండలోని ఇండోర్ స్టేడియంలో తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. తైక్వాడో జిల్లా అధ్యక్షుడు గోలి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏదో ఒక క్రీడను ఎంచుకుని అందులో రాణించాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు నల్గొండ ట్రాఫిక్ సీఐ ఆదిరెడ్డి బహుమతులు అందజేశారు. సంఘం రాష్ట్ర కోశాధికారి గుర్రం కృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యాకస్వామి, జిల్లా కోశాధికారి పరమేశం, ఏజీఎఫ్ సెక్రటరీ నాగిరెడ్డి, నర్సిరెడ్డి, అంజిరెడ్డి, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.



తైక్వాండో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

భూనిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి

చింతపల్లి, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలను అమలు చేయడంలో తెరాస ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని సీపీఐ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందని చెప్పిన కేసీఆర్ మూడేళ్ల పాలనలో ఊరికో ఉద్యోగం ఇవ్వలేదని అన్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఎకరానికి రూ.15లక్షల నష్టపరిహారం అందించాలని, ఇంటికో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉజ్జిని యుగేందర్ రావు, శ్రీశైలం, వెంకటయ్య, రాములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు



శ్రీనివాసరెడ్డి భౌతికకాయం వద్ద రోదిస్తున్న బంధువులు



అంత్యక్రియలకు హాజరైన ఈనాడు వివిధ యూనిట్ల మేనేజర్లు, ఎంపీ గుత్తా

దామరచర్ల, న్యూస్‌టుడే: ఈనాడు ఖమ్మం యూనిట్ మేనేజర్ మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి (43) అంత్యక్రియలు ఆదివారం ఆయన స్వగ్రామం నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించారు. అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆయన శనివారం మృతిచెందిన విషయం తెలిసిందే. భౌతికకాయాన్ని దామరచర్లకు తీసుకువచ్చారు. మృతదేహాన్ని కడసారి చూసేందుకు బంధుమిత్రులు, సహచర ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి దామరచర్లకు వచ్చి శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, తదితరులు శ్రీనివాస్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో పీఏసీఎస్ ఛైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సోము సైదిరెడ్డి, వీరబాబు, హాథీరాంనాయక్, బాలసత్యనారాయణ, కృష్ణయ్య, కరుణాకర్‌రెడ్డి తదితరులున్నారు.



శ్రీనివాసరెడ్డిని చివరి సారిగా చూడటానికి వచ్చిన బంధువులు, గ్రామస్థులు

సహచర ఉద్యోగుల నివాళి

శ్రీనివాస్‌రెడ్డి అంత్యక్రియల్లో సూర్యాపేట, నెల్లూరు, వరంగల్, ఒంగోలు, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, విజయవాడ యూనిట్ మేనేజర్లు జి.వెంకటపతిరావు, జి.వినోద్‌బాబు, ఎ.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, ఏవీ రావు, పి.ప్రభాకర్, జీఆర్‌సీ శేఖర్ పాల్గొన్నారు. అంతకుముందు వీరు శ్రీనివాస్‌రెడ్డి పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. శ్రీనివాసరెడ్డి సతీమణి రమణి, కుమార్తెలు శ్రీహిత, నైనారెడ్డిలను పరామర్శించారు. అంత్యక్రియలకు సూర్యాపేట, ఖమ్మం, వరంగల్, శ్రీకాకుళం 'ఈనాడు' విభాగాల సిబ్బంది హాజరయ్యారు.



శ్రీనివాస్‌రెడ్డి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి